ANDHRA BHOOMI Phone: Editorial - 74003
SECUNDERABAD ANDHRA PRADESH. Office 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. H. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111674

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	సమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44 00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ టెండర్లు కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 7 : సంచిక 145 ★ సికింద్రాబాద్ 10-3-1967 శుక్రవారం ★ 6 పేజీలు : 10 పైసలు

ఇందిర, మొరార్జీలతో నేడు కామరాజ్ సంయుక్త సమావేశం

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు సర్వాత్మకమైన సహకారం

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం : కేంద్రం, రాష్ట్ర సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ, యు ఎన్ ఐ)

కేరళ, మద్రాస్, బెంగాల్, బీహార్, పంజాబ్ రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలతో లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలు "నిర్మాణాత్మకంగా సహకరించాలని" కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయం గైకొన్నది.

సుమారు 100 నిమిషాలపాటు జరిగిన కార్యవర్గ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాలమధ్య ప్రత్యేకించి కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన రాష్ట్రాల మధ్య సంబంధాలను గురించిన చర్చ ప్రాధాన్యం వహించింది.

రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలు వివిధ సమస్యలను తమ ప్రయోజనాలదృష్ట్యా పరిశీలిస్తాయనీ కానీ ఆ రాష్ట్రాలలోని కాంగ్రెస్ పార్టీలు జాతీయ శ్రేయస్సు దృష్ట్యా వ్యవహరించాలనీ సమావేశంలో జరిగిన చర్చలో వ్యక్తమైనది.

రాష్ట్ర సరిహద్దులలో కట్టు దిట్టమైన కాపలా ఏర్పాటు చేయాలని మద్రాసు ప్రభుత్వానికి కైకొన్న నిర్ణయం, కేరళకు బియ్యం సరఫరా గురించి వారి వైఖరి ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి

ఆ రాష్ట్రాలలో ఇప్పుడున్న పథకాలకు నిధులను సమకూర్చడం అభివృద్ధి కృషి నిధుల విషయంలో కేంద్రం రాష్ట్రాలమధ్య సంబంధాల విషయం కూడా పరిశీలనకు వచ్చింది

ఆహారసమస్యపై వివిధస్థాయిలలో కృషిజరగాలనీ రాష్ట్రాలు కేంద్ర బాధ్యతలను నిర్వర్తించాలనీ తొందరు పడరు సూచించారు

ప్రధాన మంత్రి ఏర్పాటు చేయనున్న రాష్ట్ర ముఖ్య మంత్రుల సమావేశంలో కేంద్రం రాష్ట్ర సంబంధాల సమస్యకు చెందిన వివిధాంశాలను చర్చించడం జరుగగలదని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు ప్రధానాంశాలు ఈ సమస్యపై ప్రభుత్వం, పార్టీస్థాయిలో పరిశీలన జరుగుతుంది

కేంద్ర ప్రభుత్వం తమ సిబ్బంది కరువుభత్యం హెచ్చించేముందు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించాలని ఒక సభ్యుడు సూచించారని ఇటీవల రాష్ట్రాలలో సిబ్బంది భత్యం హెచ్చుపు భూమిశిస్తు రద్దుకు గైకొన్న నిర్ణయాల దృష్ట్యా ఏర్పడిన ఆర్థిక పరిస్థితి చర్చకు వచ్చాయి.

దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చను కేంద్ర నాయకత్వ ఎన్నిక తర్వాత జరపాలని నిర్ణయం గైకొనడం జరిగింది

యు పి లో మంత్రివర్గం ఏర్పాటుకు కాంగ్రెస్ లో సరిపడరాదని లోగడ పార్లమెంటరీ బోర్డు గైకొన్న నిర్ణయాన్ని పాటించాలని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అన్నారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగేటట్టు చూడడానికి యత్నిస్తున్నానని, ఆయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అరఘంటలో చెప్పారు. ఇక దానిపై ఎట్టి చర్చ జరగలేదు

వచ్చే నవంబరు 26వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరపాలని నేటి సమావేశంలో నిర్ణయించారు అనాడు ఎ.ఐ.సి.సి సభ్యుల ఎన్నిక కూడా జరుగుతుంది.

కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్న రాష్ట్రాలలో ఎటువంటి వైఖరి అవలంబించాలనే విషయం పై హోంమంత్రి శ్రీ వై. బి చవాన్ చర్చ ప్రారంభించారు. ఆరు రాష్ట్రప్రభుత్వాలతో కాంగ్రెస్ సహకరించాలని అయితే పార్టీ విధానాలకు పూర్తి కట్టుబడికూడా ఉండాలనీ ఆయన అన్నట్టు తెలుస్తున్నది రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాల తక్షణావసరాలపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తాయి.

అటువంటి సందర్భాలలో మొత్తం జాతి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ వ్యవహరించాలి రాజ్యాంగంలోని అంశాలను పాటించేటట్టుగా చూడడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని శ్రీ చవాన్ అన్నారు

శ్రీ చవాన్‌తో పక్షులు ఏకీభవించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ ఎన్నికలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఈ సంవ

(మిగతా 6వ పేజీలో)

కాంగ్రెసేతర ప్రభుత్వాలతో సహకారానికి తుదిదాకా ప్రయత్నం

ఉపప్రధాని పదవి ఏర్పరచే ప్రసక్తిలేదు

ఇందిర స్పష్టీకరణ

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

పార్టీ ప్రభుత్వ మనుగడలో ఏమున్నదో తెలుసుకోడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి ఎన్నిక జరపడం ఉత్తమ మార్గమని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు

అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు ఇతర పెద్దలు స్వయం ఏకగ్రీవంగా జరగాలని కోరుతున్నారు గనక వారి మాటనూ పరిశీలించడం అవసరమే అని ఆమె అన్నారు

పోతే నేటి రాత్రి విశ్వసనీయంగా తెలిసిన దేమిటంటే శ్రీ మొరార్జీ దేశాయ్ గనక తమ మంత్రివర్గంలో చేరడానికి అంగీకరించినట్టయితే ఆయన సీనియారిటినిబట్టి ఆయనకు రెండవ స్థానం ఎలాగూ లభిస్తుంది అంతకుమించి ఉపప్రధాని వంటి పదవిని సృష్టించి ఇవ్వడం మాత్రం జరగదు. ఇలాటి పదవిని ఒక పార్టీ సృష్టించినట్లయితే రాష్ట్రాలలోకూడా ఈ దృష్టాంతాన్నే అనుకరించే ప్రమాదం ఉన్నదని ప్రధాని అభిప్రాయమట

హర్యానా మంత్రివర్గ ప్రమాణ స్వీకారం నేడే

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్‌శర్మ నేడు కొత్త మంత్రివర్గాన్ని గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌తో చర్చలు జరిపారు హర్యానాలో కొత్త మంత్రివర్గం రేపు ప్రమాణ స్వీకారం చేసి ది.

న్యూఢిల్లీ. మార్చి 9 (పిటిఐ, యు ఎన్ ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా జరగే అవకాశాలు సన్నగిలినప్పటికీ రేపు కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ మొరార్జీ దేశాయిలతో సంయుక్త సమావేశం జరపనున్నందున ఇంకా కొద్దిగా ఆశ కనిపిస్తున్నది

నేడు రోజంతా ఎప్పటికప్పుడు అనేక జనకు మెనపరిణామాలతో సాగిన రాజకీయ చర్చల అనంతరం ఈ ముగురు నాయకుల సంయుక్త సమావేశం గురించి వార్త వచ్చినది

నేడు శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ మొరార్జీ దేశాయ్ విడివిడిగా కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చలు జరిపిన తర్వాత రేపు సంయుక్త సమావేశ జరిపే అన్న ఆలోచన వచ్చినది

పోటీచేయడమా వద్దా అనే విషయం పై శ్రీ మొరార్జీ దేశాయ్ తన నిర్ణయాన్ని రేపు మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటిస్తారు.

మొదట ఏ సంగతి నేటి రాత్రి 10 గంటలకే చెబుతానని ఆయన అన్నారు కొన్ని ఇతర అంశాలు చించుకొని ఒక నిర్ణయానికి రావడానికి వీలుగా ప్రకటనను వాయిదా వేశామని చెప్పారు.

నేడు రోజంతా రాజధానిలో నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా జరిపించడానికి చాలా కృషి జరిగినది

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ శ్రీమతి ఇందిరాగాంధీ మొరార్జీ దేశాయ్‌ని విడివిడిగా కలుసుకుని ఈ విషయంలో చర్చలు జరిపారు

కామరాజ్ సలహా పైనే మొరార్జీ తన నిర్ణయ ప్రకటనను రేపటికి వాయిదా వేశారు

శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ కామరాజ్‌ను కలుసుకున్న తర్వాత విలేకరులు వెళ్ళి వెళ్ళి చగా ఆమె పెదవులు గట్టిగా మూసుకుని చూచారు వేలును వాటిపైన ఉంచి "మౌనం" నటించారు

నేడు కూడా శ్రీ కామరాజ్ శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ మొరార్జీ దేశాయ్ ఇళ్ళకు జనం పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తూనే ఉన్నారు.

పెద్ద ఖద్దరు టోపీలు పైవేటు కారులు ఈముగ్గురు ప్రముఖ నాయకుల ఇళ్ళముందు నిలబడి ఉన్నాయి

జనంలో పలువురు వ్యాపారులు పారిశ్రామికులు ఉన్నారు వారు జర్నలిస్టులతో కలిసి లోపలికి ప్రవేశించి జర్నలిస్టుల ప్రశ్నలకు నాయకులు సమాధానాలిస్తూనే వినూ కూర్చున్నారు

నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో నాయకత్వ సమస్యపై చర్చ జరగలేదు

కామరాజ్ ప్రకటన

నాయకత్వ ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించే ప్రయత్నాలు మరికొంత అభివృద్ధిని "సాధించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేడు విలేకరులతో అన్నారు అయితే ఏం జరుగుతుందనేది ఆయన చెప్పలేక పోయారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ కామరాజ్‌తో చర్చలు జరిపి వెళ్ళిన తర్వాత విలేకరులు అయనను కలుసుకుంటే "నాకు నిన్న టికంటే నేడు ఎక్కువ ఆశ ఉన్నది" అని అన్నారు

ప్రశ్న: మొరార్జీతో మీ చర్చలెలా సాగినవి?

సమాధానం: చాలా చక్కగా.

ప్రశ్న: ఏమైనా అభివృద్ధి సాధించారా?

సమా: ఔ సాధించాము

ప్రశ్న: ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి సూత్రమేమిటి?

సమా:-సూత్రమేమిటంటే? ఏకగ్రీవంగా అంటే ఏకగ్రీవంగా ఐకమత్యంతోనంటే

ప్రశ్న:-తుదినిర్ణయం రేపు తీసుకుంటారా?

సమా: చేసేలా చెస్తాను శ్రీమతి గాంధీతో మొరార్జీతో మాట్లాడాలి

ప్రశ్న: రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నాయకత్వసమస్య చర్చిస్తారా?

సమా: తప్పకుండా రాజీ చర్చలు

[మిగతా 6 వ పేజీలో]

యు.పి.లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 'తీవ్ర పరిణామాలు'

గవర్నర్‌కు వ్రాసిన లేఖలో ఎస్. ఎస్. పి. నాయకుడు రాజ్‌నారాయణ్ హెచ్చరిక

లక్నో మార్చి 9 (యుఎన్ ఐ)

ఎన్నికలలో ప్రజలు ఇచ్చినతీర్పుకు విరుద్ధంగా ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వస్థాపనకు అనుమతి చిన పక్షంలో అతి తీవ్రమైన రాజకీయ పరిణామాలు ఉత్పన్నం కాగలవని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ రాష్ట్రగవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాసుకు వ్రాసిన లేఖలో చెప్పారు.

శ్రీ రాజ్‌నారాయణ్ తమ లేఖను పత్రికలవారికి వేడెక్కడ విడుదలచేశారు రాష్ట్రప్రజల అభీష్టాలకు అనుగుణంగా ప్రభుత్వ స్థాపనకోసం సంయుక్త విధాయక దళ్ అధ్యక్షుడైన శ్రీ రామచంద్రవికల్ ను ఆహ్వానించాలనిఆ లేఖలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేసి ఉన్నారు

ఎన్నికలలో గెలుపొందిన అసెంబ్లీ సభ్యులను వేరొకచోట గవర్నరు సమావేశపరచి తమతమ ఇష్టానుసారం అసీనులు కావలసినదిగా కోరాలనీ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు సంయుక్తదళ్ నాయకుడు ఈఇరువురిలో ఎవరిపక్షాన ఎక్కువమంది సభ్యులు ఉన్నది గవర్నరుకు అప్పుడు విదితం కాగలదని ఎస్. ఎస్ పి. నాయకుడు అన్నారు కాంగ్రెసేతర కాక ప్రతిపక్ష పార్టీలకు ధనవంతుల మద్దతులేదనీ ప్రభుత్వ స్థాపనకోసం సంయుక్తదళ్ నాయకుని ఆహ్వానించడంలో జాప్యం జరిగితే తిరిగి కాంగ్రెస్ పాలనను ప్రజలు తిరస్కరించడానికి అవకాశ మిచ్చినట్లే కాగలదని శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పారు.

మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు మెజారిటీ

మొత్తం 30 స్థానాలలో 16 కైవసం, ముగ్గురు మంత్రులు ఇద్దరు ఉపమంత్రుల ఓటమి

ఇంఫాల్, మార్చి 9 యుఎన్ ఐ

మణిపూర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలుచుకొన్నది. అయితే ఈ మెజారిటీ చాలా స్వల్పమైనది.

అసెంబ్లీలో మొత్తం స్థానాలు 30లో ఇతరులకు 29 స్థానాల ఫలితాలు వెలడి అయినాయి వీటిలో కాంగ్రెస్ 16 స్థానాలు గెలుచుకొన్నది గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు 28 స్థానాలు లభించాయి

మిగతా 13 స్థానాలలో ఇండిపెండెంటు 9 ఎస్ ఎస్ పి కి 3 మిత్రవాద సమూహ పార్టీకి ఒకటి లభించాయి

అసెంబ్లీలోని మెజారిటీ పార్టీకి కారం ఉన్నది. గత అసెంబ్లీకి నామినేట్ చేసిన సభ్యులు ఇద్దరు తరువాత కాంగ్రెస్‌లో చేరి దాని బలాన్ని 26కు పెంచారు

కాంగ్రెసు పార్టీ ఈ సారి ఎన్నికలలో కొన్ని తీవ్ర ఘాతాలను తిన్నది ఈ సారి వోడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులలో ముగురు మంత్రులు ఇద్దరు ఉపమంత్రులు ఉన్నారు గత ఎన్నికలలో తాను గెలుచుకొన్న స్థానాలలో ఈ సారి ఐదిటిని ఇండిపెండెంటు కంటే మిత్రవాద సమూహాలకు కోల్పోయింది

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఇక్కడ మార్చి 13వ తేదీన సమావేశమై నాయకుని ఎన్నుకొంటుంది.

కరువు బాధితులకు 30 లక్షల డాలర్ల మేర ధాన్యాల సరఫరా

ప్రపంచ ఆహారసంస్థ నిర్ణయం

రోమ్ మార్చి 9 (ఎ. ఎఫ్ పి)

బీహార్ ఉత్తరప్రదేశ్‌లలోని కరువు బాధితుల సహాయార్థం 30లక్షల డాలర్ల విలువ మేర విజ్ఞ మొక్కజొన్న సరఫరా చేయాలని ప్రపంచ ఆహారసంస్థ నిర్ణయించింది

పశ్చిమ పాకిస్తాన్‌లోని పిల్లలు వృద్ధుల సహాయార్థమూ 15 లక్షల డాలర్ల విలువ మేర గోధుమ సరఫరా చేయనున్నట్టుకూడా సంస్థ ప్రకటించింది

ఇదేశాలకు డి ఇతవరకూ లభిస్తున్న దానికంటే ఎక్కువగానే ఇండియాకు ఈ సంవత్సరం ఆహారసహాయం అవసరమవుతుందని ఆహారసంస్థ సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ రామ్ శరణ్ చెప్పారు

గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం పంట బాగుండే అవకాశాలు ఉన్నప్పటికీ 1964-65 సంవత్సరాలలోకంటే తక్కువే ఉంటుందని ఆయన అన్నారు

జైపూర్‌లో కర్ఫ్యూ సడలింపు

న్యూఢిల్లీ మార్చి 9 (యుఎన్ ఐ పిటిఐ)

జైపూర్‌లో నేడు కర్ఫ్యూ సడలించిన సమయంలో అవాంఛనీయ ఘటనలేవీ జరగనందుకు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తమ సంతృప్తిని ప్రకటించారు

మంగళవారం నాటి కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు

వెల్లింగ్టన్ ఆసుపత్రిని సందర్శించి ప్రకటన చేస్తూ అరాచకచర్యలను ప్రోత్సహించవలదని ప్రతిపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు

రాజస్థాన్ కొత్త అసెంబ్లీ సమావేశం ఈనెల 14న జైపూర్‌లో జరగగలదని ఆయన ప్రకటించారు

రాజ్యాంగ విధాన అమలు జరగగలదనీ పతిష్ఠాపన శాసనసభలో తమ బలం ప్రదర్శించవచ్చుననీ ఆయన అన్నారు

కొత్త మంత్రివర్గం మూడు లేక నాలుగు రోజులలో ప్రమాణ స్వీకారం చేయగలని ఆయన అన్నారు

(మిగతా 6వ పేజీలో)

7.65 కోట్ల లోటుతో బెంగాల్ బడ్జెట్

కేంద్రప్రభుత్వ ప్లానింగ్, ఆహార, ఆర్థిక విధానాలపై ఆర్థిక మంత్రి జ్యోతిబాసు నిశితవిమర్శ

కలకత్తా మార్చి 9 (యు.ఎన్ ఐ) (పి టి ఐ)

పశ్చిమ బెంగాల్ ఆర్థికశాఖ మంత్రి శ్రీ జ్యోతిబసు నేడు రాష్ట్ర అసెంబ్లీలో లోటుబడ్జెట్‌ను ప్రవేశపెడుతూ కేంద్రప్రభుత్వ పాలనా ఆహార ఆర్థిక విధానాలను నిశితంగా విమర్శించారు

శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వంలో నున్న నూతన ఐక్యసంఘటన మంత్రివర్గం 1967-68 సంవత్సరం బడ్జెట్‌ను నేడు ప్రవేశపెట్టినది.

శ్రీ బసు అచనాలనుబట్టి ఈ సంవత్సరంలో మొత్తమీద 76 లక్షలలోటు ఏర్పడుతుంది ఈ బడ్జెట్ 125 లక్షల మిగులు నిలువతో ప్రారంభమై సంవత్సరాంతానికి 620 లక్షల లోటుతో ముగుస్తుంది

ఇంతవరకు అమలుజరిగిన ఆహార విధానంవల్ల ఎవరో కొందరు రాజకీయవాదులు అధికలాభార్జనా పరులు మాత్రమే లాభపడ్డారు కాని రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం కలుగలేదని శ్రీ బసు అన్నారు

ఈ తప్పుడు విధానం వల్ల ప్రైవేటు వ్యక్తుల చేతు ధనం అధికారంకేంద్రీకృతమైనదని మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తయిన తరువాతకూడా అనేక రాష్ట్రాలలో ఇంకా కరువు తాండవమాడుతున్నదని ఆయన అన్నారు

పశ్చిమ బెంగాల్‌కు కేటాయింపులు చేయడంలో కేంద్రం అవలంబిస్తూ వచ్చిన ధోరణిని నిశితంగా విమర్శిస్తూ నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర సహాయాన్ని అసమానంగా పంపిణీ చేయడమనే సమస్యపై కేంద్రంతో తాను గట్టిగా పోరాడవలసి ఉన్నదని ఆర్థిక శాఖ మంత్రి అన్నారు

ఇతర రాష్ట్రాలకు కేంద్రం చేస్తున్న సహాయంతో పోలిస్తే పశ్చిమబెంగాల్‌కు లభిస్తున్న సహాయం "చాలా చాలా తక్కువ" అని చెప్పవలసి ఉంటుందని ఆయన అన్నారు

ఈ బడ్జెట్‌లో మొత్తం ఆదాయం 206 34 కోట్లుగాను వ్యయం 208 67 కోట్లుగాను అచనా వేశారు

ప్రణాళికాసంఘం పై విమర్శ

సువిశాలమైన కలకత్తా నగర తక్షణ సమస్యల నివారణకై ప్రత్యేకంగా నిధులను కేటాయించడానికి నిరాకరించిందుకు అయన ప్రణాళికా సంఘాన్ని కూడా విమర్శించారు ఈ ప్రాంతంలో వివిధ సమస్యలను త్వరితగతిని పరిష్కరించడానికి తమ మంత్రివర్గం కేంద్రతో ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు

రూపాయి విలువ తగ్గింపువల్ల ఏవో బ్రహ్మాండమైన ఫలితాలను సాధిస్తామని చెప్పారని. నిజానికి అది దేశాన్ని ఆర్థికంగా దివాళాతీయించడానికే దోహదం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

తమకు తగినంతసమయం లేకపోవడం వల్ల ఈ అచనాలను వివరంగా పరిశీలించ లేకపోయామనీ కలకత్తా

(మిగతా 6వ పేజీలో)

ఈశాన్య బొంబాయి నుండి తిరిగి మీనన్ పోటీచేసే సూచన

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

ఈశాన్య బొంబాయి నియోజకవర్గం నుండి లోక్‌సభ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో శ్రీ కృష్ణమీనన్ తిరిగి పోటీ యనున్నారు

శ్రీ కృష్ణ మీనన్ తిరిగి పోటీ చేయడం వల్ల ఉపఎన్నిక కమనీయమైనది ఉపఎన్నిక కార్యక్రమం పై ఎన్నికల కమిషన్ ప్రకటన జారీ చేయనున్నది.



సువాసననూ, తాజాదనాన్ని పూర్తిగా కొని పట్టుటకు, మీ సంతృప్తి కొరకు మేలైన వర్జీనియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి.

చిట్టచివరి వరకూ మంచిది!

గోల్డన్ టొబాకోస్ లిమిటెడ్, బొంబాయి-20.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GT(P)-652 TEL Greens' Advtg.

"ANDHRA BHOOMI"
REVISED ADVERTISEMENT TARIFF
WITH EFFECT FROM 1ST APRIL 1967

Casual (upto 249 cms.) ...	Rs. 3-00 per s, col. cm
Contract (Min. 250 cms. 12 months)...	Rs. 2-00 "
FINANCIAL	
Prospectus, Company Meetings, Chairman's speech, Public Notices, Court Notices and Tender Notices ...	Rs. 4-00 "
EAR PANELS (5 cms x 7½ cms.)	
Casual ...	Rs. 20- per panel
Contract (26 panels 12 months) ..	Rs. 15/- "
SPECIAL POSITION	
Front page (Min 15 cms. x 2 cols.).. Max. 20 cms. -- 3 cols.)	50% extra (semi solus)
Above editorial (Max 10 cms. x 1 col.)...	50% extra
Other guaranteed positions ...	25% extra
Front page solus (Max 20 cms. x 3 col.)...	100% extra

Usual surcharge is levied on all theadvts. in addition to the above rates.

పంచాంగం
శుక్రవారం-మార్చి 10

స్వస్తి శ్రీ చాంద్రమాన వరాభవనామ సంవత్సర మాఘ కృష్ణ చతుర్దశి ఉదయం గం॥ 7-45 నిల వరకు తదుపరి అమావాస్య శతభిషం రాత్రి గం॥ 8-45 నిల వరకు తర్వాత పూర్వాభాద్ర వర్జ్యం రాత్రి (తెల్లవారు జామున) గం॥ 4-04 నిల నుండి గం॥ 5-52 నిమిషముల వరకు.

వ్యాపార రంగం:- వెండి. బంగారములు స్టాకులు. షేర్లు ధర తగ్గును. నూనెలు. నూనె గింజలు. ప్రతి జనవార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 10 మార్చి, 67

"...మనమేమిటికి మొక్కితిమమ్మ యక్కటా
నక్కటా వెర్రిబుద్ధి మెయి నిద్దురపోయిన వాని కాళ్లటన్ !"

—పారంగు తమ్మయ

విస్మరింపబడుతున్న అతిముఖ్య సమస్య

చక్రనేమి క్రమేణ కాలం తిరుగుతూ, తనతోపాటు పరిణామాలను మార్చివేస్తుంది. ఎల్లకాలమూ ఒకే వ్యవస్థ ఉండదు. సగం పామరుడైన వ్యక్తికి సైతం తెలిసిన యీ చిన్న సత్యం కాంగ్రెస్ పాలకవర్గాలకు తెలియదనుకోలేము. తెలిసినా, యీషణ్మాత్రం మారకూడదని కృతనిశ్చయంతో ఉన్నారు. ఫ్రాన్సుదేశంలో బౌర్బన్ల గురించి చరిత్రకారులు ఎంతగా వ్రాసినా, వారిది రెండుశతాబ్దాల క్రిందటి వ్యవహారం గనుక, గ్రంథాలలో చదువుకోవడమేతప్ప ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం మనకు లేదు. అటువంటి అవకాశాన్ని మనం ఎందుకు పోగొట్టుకోవాలనే ఉదారమైన, ఉత్తాత్తమైన ఆశయంతో నేటి కాంగ్రెస్ పాలకవర్గం ప్రవర్తిస్తున్నది. ప్రజలకు ఏదోరకంగా సహాయం చేయాలిగదా!

ప్రస్తుతం కాంగ్రెస్ పెద్దలు మంత్రివర్గాల నిర్మాణ సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రతిరాష్ట్రంలోనూ చిక్కులు తలయెత్తుతున్నాయి. పదవుల వంపిణీకన్న ముఖ్యమైన తక్షణసమస్యలు దేశంలో ఉన్నాయనీ, అవి తక్షణ పరిష్కారాన్ని కోరుతున్నాయనీ, తెలిసినా వాళ్లు పట్టించుకోవడం లేదు. ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చిన రాష్ట్రాలలో మంత్రివర్గాలు చకచకా ఏర్పడి, తమబాధ్యతలను చేపట్టాయి. ప్రజలను ఆకర్షించే చిన్న చిన్న నిర్ణయాలను వెంటనే ప్రకటించాయి.

ముందుగా కేంద్రంలో నడుస్తున్న తతంగాన్ని తీసుకుందాము. అందరూ అహోరాత్రాలు శ్రమపడుతున్నారు. అంత శ్రమదేనికి? దీర్ఘంగా యోచిస్తున్నారు. అంత యోచన నిజంగా అవసరమా? ఎన్నికలకు రెండునెలలుపూర్వం నుండీ ప్రభుత్వ యంత్రాంగం దాదాపు నిశ్చేష్టితంగా ఉంది. పార్టీకి నాయకత్వం వహించవలసింది ఎవరో ముందుగానే తేల్చి దేశానికి ప్రకటించి అటుతర్వాత ఎన్నికల రంగంలోకి దిగడం యితర దేశాలు అనుసరించే పద్ధతి. ఇక్కడ అపవ్యవ విధానం నడుస్తున్నది. ప్రధాని పదవి కోసం యిన్ని మంతనాలా? ఇంతకూ ప్రధాని పదవిని—అనగా పార్టీ నాయకత్వాన్ని—నిర్ణయించవలసింది కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎంత గొప్పదైనా, ఆ పదవిని నేడు అలంకరిస్తున్న వ్యక్తి ఎంత మహనీయుడైనా, సర్వాధినేతగా వ్యవహరించి ఆ సమస్య పరిష్కార బాధ్యతను స్వంతం చేసుకోవడం ఎంతవరకూ భావ్యం? అదిసత్సంప్రదాయమవుతుందా? ప్రముఖులనుకుంటున్న వారందరూ త్యాగం చేసుకోవడమేకాక కాంగ్రెస్ ప్రెసిడెంటు నివాస గృహానికి అనంతంగా తీర్థయాత్రలు చేస్తున్నారు. అసలు సభ్యులు మినహా తక్కినవారందరూ క్షణం తీరిక లేకండా హడావుడి పడుతున్నారు. ఈ దృశ్యం విదేశీయులకు ఎలా కనిపిస్తుంది? పుంజీడు ఘనులు ఎలా నిర్ణయిస్తే అందరూ తలలూపడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మట్టుకుకాదు. వేరే పేరు పెట్టాలి.

ఈలోపుగా పనులు, నిర్ణయాలు ఎక్కడికక్కడ ఘనీభవించి పోయాయి. నాల్గవ ప్రణాళిక సంగతేమిటి? దాని గొడవ ఎవరూ పట్టించుకోవడం లేదు. జాతీయ ఆర్థిక పరిస్థితి మరుగున పడిపోయింది. ప్రణాళికాసంఘం విరామ సమయాన్ని అనుభవిస్తున్నది. అధికారకారపార్టీకి తీరికలేదు గనక, వారికి తీరిక లభించేవరకూ ఆర్థిక పరిణామాలు ఆగిపోవు. అవి స్వాధీనం తప్పిన తర్వాత ఘనులందరూ చేరి చేయగల్గిన దేముంటుంది? అయ్యగారు వచ్చేవరకూ అమావాస్య ఆగదు.

ఇంచుమించు సగంరాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. వాటి ఆర్థిక విధానాలు ఎలా ఉండబోతాయి? స్పష్టతానికి తెలియదుగాని. సంకీర్ణంగా ఉండబోతాయనేది స్పష్టం. ముందుగానే కేంద్రం ఆలోచించుకుని, దూరదృష్టితో వ్యవహరించవద్దా? తిరుగులేని కాంగ్రెస్ అధికారానికి గండి పడింది. మన్ముందు ఏన్నో సమస్య లుత్పన్నమవుతాయి.

నేడు దేశం ఉన్న పరిణామదశలో. భవిష్యత్తు పూర్తిగా ఆర్థిక విధానాలపై ఆధారపడి ఉంది ప్రధానులు, ముఖ్యమంత్రులు. తక్కిన అమాత్యమణులు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా. ఆర్థిక సమస్యలు పరిష్కరించగల్గాలి. ఏది ముఖ్యమో గ్రహించకండా కాంగ్రెస్ పార్టీవారు నేలవిడిచి సాము చేస్తున్నారు. ముందుచూపు అనేది పూర్తిగా మృగ్యమైంది. ఒక్క మన రాష్ట్రంలో మాత్రం కొత్త రెవిన్యూ మంత్రి వి బి రాజుగారు కుర్చీలో కూర్చున్న వెంటనే రెవెన్యూ ఆదాయం గురించి వాస్తవిక దృష్టితో లెక్కలు తీయడం ప్రారంభించారు. అదీ ముఖ్యం అంతేగాని దేశంలో పెక్కు చోట్ల నుండి వినవచ్చే వింతలు—పాదరక్షలు మానివేయడం. చిన్న మోటారుకారు వాడడం చొక్కా తొడుక్కోకపోవడం—మొదలైనవి ప్రచారానికి పనికివచ్చే శుద్ధ "స్టంటులు."

దక్షిణాదిరాష్ట్రాలకు రష్యా సహాయం

భారత ప్రజలకు సోవియట్ యూనియన్ బహుమానంగా ఇచ్చే గోధుమల్లో ఒక భాగం సోవియట్ ఓడలో నుద్రాసు హార్బరుకు వస్తుంది భారతీయులపట్ల సోవియట్ ప్రజలకున్న సోదరమైత్రికి సుహృద్భావానికి అది ఒక చిహ్నం. భారత దేశంలో చాలా ప్రాంతాలలో ఏర్పడినఆహార కొరతను, ప్రకృతి సిద్ధంగా సంభవించిన విపత్తులను గుర్తించేవారి బహుమతిని ఇస్తున్నారు

ఈ సందర్భంలో, సోవియట్ యూనియన్ భారత దేశానికి చేస్తూన్న బహుముఖ సహాయాన్ని గురించి, ప్రత్యేకించి దక్షిణ భారత రాష్ట్రాలకు అవి తమ వ్యవసాయ ఉత్పత్తి ని అభివృద్ధి చేసుకోవడానికి పారిశ్రామికీకరణను త్వరితమొనర్చడానికి చేస్తూన్న సహాయాన్ని గురించి జ్ఞాపకం చేయడం యథోచితమైవుంటుంది.

ఈ సందర్భంలో, భారత దేశం లాంటి దేశాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంలో సోవియట్ యూనియన్ ఆశయమేమిటో వివరించడం సమంజసంగా వుంటుంది.

ఆర్థికాభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలను గురించి సోవియట్ దేశ కమ్యూనిస్ట్ పార్టి 23వ మహాసభ ఆమోదించిన తీర్మానంలో ఇలా వుంది:

"వర్ధమాన దేశాలతోగల ఆర్థిక సంబంధాలలో,

"ఆసియా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని వర్ధమాన దేశాలతో వాణిజ్య సంబంధాలు. ఆర్థిక సహకారం ఎక్కువ కావాలి.

"వర్ధమాన దేశాలు తమ జాతీయ పరిశ్రమలను. వ్యవసాయాన్ని, డిజైనింగ్ సంస్థలను, నిర్మాణ కౌశల్యాన్నీ ఆధునిక. రవాణా. కమ్యూనికేషన్ సాధనాలను, భూగర్భ పరిశోధనలను అభివృద్ధి చేసుకోడానికి నిపుణులను చేర్చుకులైన కార్మికులను తర్ఫీదు చేసుకోడానికి కావలసిన సాంకేతిక సహాయాన్ని అందజేయాలి"

భారత దేశం స్వతంత్రమైనతరువాత ఇప్పటి వరకూ సోవియట్ యూనియన్ 1000 కోట్ల రూపాయలకుపైగా ఆర్థిక సహాయాన్నిచ్చింది అందులో దక్షిణ భారత దేశానికి న్యాయమైన వాటాయే లభించింది.

దేశంలో కెల్లా పెద్దఉష్ణవిద్యుత్ కేంద్రమైన నైవేలి విద్యుత్ కేంద్రమూ, అద్వితియమైన మెట్టూరుసారంగపు జల విద్యుత్ కేంద్రమూ సోవియట్ సహాయంతోనే నిర్మింపబడ్డాయి. ఇవిరెండూ మద్రాసు రాష్ట్రంలోనే వున్నాయి.

నైవేలి విద్యుత్ కేంద్రపు ఉత్పాదక శక్తి 4లక్షల కిలోవాట్లనుండి 6 లక్షల కిలోవాట్లకు పెంచబడుతుంది. మరో రెండు 100 మెగావాటి యూనిట్లు సోవియట్ సహాయంతో నెలకొల్పబడుతున్నాయి.

మెట్టూరు జలవిద్యుత్ కేంద్రపు ప్రాముఖ్యత అర్థం చేసుకోడానికి ఒక విషయం తెలుసుకుంటేచాలు. ఈ కేంద్రం ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తితో (2 లక్షల కిలోవాట్లు) 35 వేల వ్యవసాయక పంపు సెట్లు పనిచేస్తూ 1లక్షా 40వేల ఎకరాలకు సేద్యపునీటిని సప్లయిచేస్తున్నాయి. ఆభూములలో సాలినా దాదాపు 2లక్షల టన్నుల ఆహారపదార్థాలు పండింపబడుతున్నాయి.

మొత్తం దక్షిణభారత దేశంలోని విద్యుత్ సరఫరాలంతా నైవేలి ఉష్ణ విద్యుత్ కేంద్రంమీద ఆధారపడవచ్చు. దీనిమూలంగా, గతకొంది. సంవత్సరాల

జి.ఐ. కవేరిన్

(సోవియట్ కాన్సుల్ జనరల్ మద్రాసు)

లోనూ చేయవలసి వస్తూన్న విద్యుచ్ఛక్తి కోతలుచాలావరకుతొలగిపోవడతాయి. పారిశ్రామిక ఉత్పత్తి దాదాపు నిరాఘాటంగా కొనసాగుతుంది

మద్రాసురాష్ట్ర ప్రభుత్వం. పబ్లిక్ రంగంలో నిర్మించదలచిన మొట్టమొదటి పెద్దపరిశ్రమ అయినఆర్కోణం ఉక్కుపోతల కర్మాగారం సోవియట్ సహాయంతోనే నిర్మింపబడుతుంది. సోవియట్ యూనియన్ సప్లయి చేసే అత్యంత ఆధునికమైన యంత్రాలతో అమర్చబడే యీకర్మాగారం మొదటి దశలో సాలుకి 50వేల టన్నుల ఉక్కు కడ్డీలు చొప్పున ఉత్పత్తి చేస్తుంది ఈ ఉత్పాదనశక్తి క్రమంగా సాలుకి 2 లక్షల టన్నులకు పెంచబడుతుంది

సోవియట్ సహాయంతో పాల్ ఘాట్ లో నిర్మింపబడే మనిషిత పరికరాల యంత్రాగారం సాలుకి 2871 టన్నుల మెకానికల్ హైడ్రాలిక్, న్యూమేటిక్ పరికరాలను ఉత్పత్తి చేస్తుంది

సోవియట్ సహాయంతో మద్రాసులో నిర్మింపబడినశస్త్ర పరికరాల యంత్రాగారం 100రకాలలో 4లక్షల శస్త్ర పరికరాలకుపైగా ఉత్పత్తి చేస్తుంది.

హైదరాబాద్ లో నిర్మింపబడిన సంయోగిత ఔషధాల ఫ్యాక్టరీ పనిఆరంభించింది. సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మింపబడిన ఈ ఫ్యాక్టరీ ఆగ్నేయ ఆసియాలోని ఔషధ ఫ్యాక్టరీలలోకెల్లా పెద్దది.

దక్షిణ భారతదేశపు వ్యవసాయ భూములలో నేడు 1500 లకు పైగా సోవియట్ ట్రాక్టర్లు పనిచేస్తున్నాయి సోవియట్ బుల్ డోజర్లు దక్షిణ భారత దేశంలో చాలాచోట్ల బాగా ఉపయోగపడుతున్నాయి.

భారత దేశపు విజ్ఞాన సమన్వయం మరో పది ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు కావలసిన వ్యవసాయక యంత్రాలను. యంత్రపరికరాలను భారత దేశానికి అనుకూలమైన వాణిజ్య పరతులపై అప్పుగా సప్లయిచేయడానికి సోవియట్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. 5 ప్రభుత్వ వితనాల వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడానికి కావలసిన వ్యవసాయ యంత్రాలను పరికరాలను సోవియట్ ప్రభుత్వం భారతదేశానికి బహూకరిస్తోంది ఈ బహూకరణ పథకంక్రింద దక్షిణ భారత రాష్ట్రాలుకూడా లాభం పొందుతాయి.

సోవియట్ బహుళార్థసాధక వ్యవసాయ విమానం ఎ.ఎన్. 2 ఎమ్. 1966 ఆగస్టు నెలలో మద్రాసు రాష్ట్రంలో దక్షిణ ఆర్కాట్ జిల్లాలో ఎర్రగొంగళి పురుగు పట్టిన 18 వేల ఎకరాల వేరుసెనగ చేలపై క్రిమి సంహారక ఔషధాలను చల్లింది.

ప్రత్యేక సోవియట్ సీస్మిక్ నౌక అయిన "ఎకడమిక్ ఆర్కెంజెలిస్కీ" దక్షిణ భారత సముద్రాలలో అన్వేషణలు జరిపి కరైకాల్ పరిసరాలలో చమురు నిక్షేపాలున్నట్టు కనిపెట్టింది.

భారత దేశంలో పనిచేస్తూన్న సోవియట్ వైద్యుల బృందం 1966 డిసెంబర్ లో సోవియట్ రెడ్ క్రాస్ రెడ్ క్రిసెంట్ సంస్థలనుంచి దాదాపు వెయ్యి మోతాదుల బాలవక్షవాత నిరోధక వాక్సిన్ను తెచ్చి కేరళ రాష్ట్రంలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రులకు బహూకరించారు.

వివిధ రంగాలలో సోవియట్ యూనియన్ చేస్తూన్న సహాయం దక్షిణ భారత దేశపు పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి బాగా ఉపయోగపడుతుంది.

జయప్రదమైన అక్టోబర్ సోషలిస్టు విప్లవ ద్వారా సోవియట్ ప్రజలు సాధించిన అద్భుతమైన విజయాల ఫలితంగానే వారు నేడు వర్ధమాన దేశాలకు ఎంతో సహాయం చేయగల్గుతున్నారు. ఆ మహత్తర విప్లవపు 50వ వార్షికోత్సవం ఈ సంవత్సరం సోవియట్ యూనియన్లోనూ ప్రపంచంలోని అభ్యుదయ కాముకులైన ప్రజలందరిచేతనూ జరుపబడుతుంది.

రష్యాలో మహిళాభ్యుదయం

మానవునికి మొట్టమొదట శిక్షణనిచ్చేది మహిళలే అన్న విషయాన్ని ఎవరూ శాసనలేదు. అయినప్పటికీ నేడు ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది స్త్రీలేనని, వారు ఒక బ్రహ్మాండమైన సాంఘికశక్తిగా వున్నారని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోడం లేదు. నిజానికి కొన్ని దేశాలలోని పాలకవర్గాలు స్త్రీలను గురించి నిర్లక్ష్య భావం వహిస్తున్నాయి, లేకపోతేకొన్ని దేశాలలో మహిళలకు ఓటింగు హక్కుకూడా లేకుండా పోవడానికి కారణం ఏమిటి? ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పని చేసే వారిలో పురుషులు 58 శాతం అయివుండగా స్త్రీలు 27శాతంమాత్రమే అయివున్నారు.

57 సంవత్సరాల క్రితం సోషలిస్టు మహిళల రెండవ అంతర్జాతీయ మహాసభ మార్చి 8వ తేదీని, అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించింది. అప్పటిమంచి స్త్రీలు తమ స్వాతంత్ర్యం కోసం, సమాన హక్కులకోసం జరిపే పోరాటంలో మార్చి 8వ తేదీ ప్రపంచ స్త్రీల సంఘీభావ దినోత్సవం అయింది. ఈపోరాటం ఒక్క రాజకీయ సాంఘిక ఆర్థిక సమానత్వానికి మాత్రమే పరిమితమైలేదు ప్రపంచశాంతి కోసంప్రజాస్వామ్యంకోసం జాతీయ స్వాతంత్ర్యం కోసం జరిగే సార్వత్రిక పోరాటంలో శక్తివంతమైన యీ మహిళా ఉద్యమం ఒక భాగంగా వుంది

నూతన సమాజ నిర్మాణంలోనూ, దేశ రక్షణలోనూ స్త్రీలు నిర్వహించిన నిర్వర్తిస్తూన్న మహత్తర పాత్రకు గుర్తుంపుగా సోవియట్ యూనియన్ లో మార్చి 8వ తేదీ శలవుదినంగా ప్రకటించబడింది.

ఈ సంవత్సరం సోవియట్ స్త్రీలు యీ దినోత్సవాన్ని, స్వర్ణోత్సవంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం నవంబరు 7వ తేదీన సోవియట్ ప్రజలంతా మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవ 50వ వార్షికోత్సవాన్ని సోషలిస్టుప్రభుత్వపు స్వర్ణోత్సవాన్ని జరుపుకుంటారు సోవియట్ యూనియన్లో స్త్రీలకు ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సమకూర్చినది సోషలిజమే.

గత 40 ఏళ్ళలోనూ సాధించిన ప్రగతి

విప్లవానికి పూర్వం రష్యాలోని ఫ్యాక్టరీలలోను నిర్మాణ్యాలలోనూ స్త్రీలు 13శాతం మాత్రమే పనిచేసేవారని ఒక్కబొళిమిలులలో మాత్రమే స్త్రీలకు యంత్రాలను నడిపే అవకాశం యివ్వబడేదని. అనుభవజ్ఞులైన ఎన్. క్లుయివిమోవా అన్నారు ఆ రోజులలో స్త్రీలకు ఎక్కువగా నైపుణ్యం అవసరంలేని పనులు ఇవ్వబడేవి. శ్రామిక స్త్రీలలో 80శాతం ఇండ్లలో దాసీలుగాను, వ్యవసాయ కూలీలుగాను. పని చేసేవారు. 4శాతంమాత్రమే విద్యాశాఖలోనూ పనిచేసేవారు.

సోవియట్ ప్రభుత్వం వచ్చిన తరువాత గత 40ఏళ్ళలోనూ, యంత్రాలతోనూ, యంత్రపరికరాలతోనూ పని చేసే మహిళల సంఖ్య 1 శాతం నుంచి 40శాతంకు పెరిగింది.

సోవియట్ మహిళల చైతన్యం, సాంస్కృతిక ప్రమాణాలు పెరిగాయనడానికి అదొక్కటే ఉదాహరణకాదు. సోవియట్ యూనియన్ మొత్తంమీద శ్రామికులలో 49 శాతానికి పైగా స్త్రీలే కొన్ని రిపబ్లిక్ లలో అయితేవారి సంఖ్య ఇంకా ఎక్కువగా కూడావుంది, ఉదాహరణకు రష్యన్ ఫెడరేషన్. బైలోరష్యా. లాత్వియాలలోని కార్మికులలో 51 శాతం, ఇస్తోనియాలోనికార్మికులలో 58శాతం స్త్రీలే.

సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్ లైన కిర్ఘిజియా ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్ల జాతీయ ఆర్థిక వ్యవస్థలలో పనిచేసేవారిలో 41-44 శాతం మంది స్త్రీలే అయివుండటం గమనార్హమైన విషయం. విప్లవానికి పూర్వం ఆ రిపబ్లిక్ లలో స్త్రీలు నిరక్షరాస్యులుగా వుండేవారు. వారికి వివిధమైనహక్కులు వుండేవికావు.

1958లో సోవియట్ ఫ్యాక్టరీలలో ఆఫీసులలోనూ పనిచేసే పనిచేసే మహిళల సంఖ్య 2 కోట్ల 60 లక్షలు వుండేది 1965లో ఆ సంఖ్య 3 కోట్ల 75 లక్షలకు పెరిగింది.

పురుషులతో సమాన హక్కులు

సోవియట్ యూనియన్లో అన్ని రంగాలలోనూ స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులున్నాయి. స్త్రీ పురుష భేదం లేకుండా ఒకే పని చేసే వారందరికి సమానమైన ప్రతిఫలమే ముట్టజెప్పాలి అనే సూత్రాన్ని సోవియట్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు జరుపుతుంది. అంతర్జాతీయ కార్మిక సంఘం 100వ కన్వెన్షనులో ఒకే పని చేసే స్త్రీ పురుషులకు సమాన వేతనాలే ఇవ్వబడాలని చేసిన తీర్మానాన్ని దాదాపుఅన్ని దేశాలూ ఆమోదించినప్పటికీ పశ్చిమ యూరప్ లోని దేశాలు ఏవీ కూడా దానిని అమలు జరపడం లేదు.

తక్కువ జీతాలు ఇవ్వబడుతున్నాయి. ఈ దేశాలలో ఒకే పనిచేసే స్త్రీలకు, పురుషుల కంటె 30-40 శాతం తక్కువ ప్రతిఫలం ఇవ్వబడుతోంది

విప్లవానికి పూర్వం ప్రభ్యాతరష్యన్ శాస్త్రజ్ఞురాలైన సోఫియా కవలెవస్కయా ఉన్నత విద్యకోసం రష్యా దేశాన్ని విడిచిపోవలసి వచ్చింది. ఆమె ప్రొఫెసర్ అయేసరికి అప్పటికి ఆ యోగ్యతను పొందిన ప్రథమ మహిళ ఆమెయే) ఆమెకు రష్యాలో ఉద్యోగం దొరకలేదు. స్వీడన్ దేశంలో ఆమెకు ఉద్యోగం ఇవ్వబడింది.

నేడు సోవియట్ యూనియన్లో ఉన్నత సెకండరీ స్పెషలైజ్డ్ విద్యాభ్యాసం పొందిన నిపుణుల సంఖ్య 1 కోటి 20 లక్షలు అందులో మహిళలు 70 లక్షలు సోవియట్ యూనియన్లో నేడు ప్రతి ముగురు ఇంజనీర్లలోనూ ఒకరు స్త్రీ అయివున్నారు.

1965 నాటికి సోవియట్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులలో 46 శాతం స్త్రీలు. కమ్యూనికేషన్స్లో పనిచేసేవారిలో 65 శాతం. వాణిజ్యం. ప్రజాహార శాఖలలో పనిచేసే వారిలో 72 శాతం స్త్రీలే విద్య, ఆరోగ్య శాఖలలో పనిచేసే వారిలో స్త్రీలే అధిక సంఖ్యాకులు ఆరోగ్యశాఖలో పనిచేసే వారిలో 86 శాతం, విద్యాశాఖలో 71 శాతం మంది స్త్రీలే. విజ్ఞాన శాస్త్ర రంగంలో పనిచేసేవారిలో 44 శాతం. ప్రభుత్వ యంత్రాంగంలోనూ ఆర్థిక మే పేజిమెంటులోనూ పనిచేసేవారిలో 55 శాతం స్త్రీలే

కాంగ్రెస్‌కు పోలైన వోట్లు గత ఎన్నికల కంటె తగ్గుదల

న్యూఢిల్లీ మార్చి 8 (యు ఎన్. ఐ) అసెంబ్లీ ఎన్నికలలో ఏయేపార్టీకి ఎన్ని వోట్లు లభించాయో పరిశీలించి చూస్తే ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వోటుచేయడం గత ఎన్నికలకంటె ఈ యేడు ఒక మధ్యప్రదేశ్ రాజస్థాన్ లో తప్ప తక్కిన అన్ని రాష్ట్రాలలోను పెరిగినదని స్పష్టపడుతున్నది

కాంగ్రెస్ వోట్ల లోతగ్గుదల మైసూర్ లో అతి స్వల్పంగా అంటే (పాయింట్) 66 శాతంఉంటే బీహార్ లో అత్యధికం అంటే 8 6 శాతం ఉన్నది.

కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీవచ్చిన గుజరాత్ మహారాష్ట్ర ఆంధ్ర. మైసూర్ లలో కూడా కాంగ్రెస్ వోట్లు తగ్గాయి

70 తులాల బంగారం స్వాధీనం

హైదరాబాద్ మార్చి 8

పదమూడు వేల రూపాయలువిలువచేసే 70 తులాల విదేశి బంగారాన్ని నాంపల్లి స్టేషన్‌వద్ద కేంద్ర ఎక్సైజు శాఖవారు ఒకవ్యక్తినుండి స్వాధీనపరచుకున్నారు. ఆ వ్యక్తిని అరెస్టు చేశారు.

యువశ్రీ నాటక కళాపరిషత్తు
తృతీయ నాటికల పోటీలు

పిప్పర, మార్చి 4

పిప్పరలో ఫిబ్రవరి 2 మొదలు మార్చి 3వరకు తృతీయనాటికలపోటీలు జరిగినవి

ప్రారంభోత్సవం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జరిగినది. పెంటపాడు శ్రీ డి.ఆర్. గోయింకా గవర్నమెంట్ సైన్సుఅండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ నండూరి రామకృష్ణమాచార్య ప్రారంభోత్సవం జరిపారు.

పరిషత్తు కార్యదర్శి శ్రీ యం వి. రామరాజు పోటీలోపాల్గొనుటకు విచ్చేసిన కళాకారులకు, ఇతర పెద్దలకు స్వాగతంచెప్పారు.

యువశ్రీ కళాపరిషత్తు తృతీయ నాటికల పోటీలను నిర్వహించుటకు దాదాపు మనీ ఉత్సవము విజయవంతంచేయుటకు యువకులుచూపుతున్న ఉత్సాహం ప్రశంసనీయమని అధ్యక్షులు అన్నారు.

డాక్టర్ రామకృష్ణమాచార్య ప్రారంభోపన్యాసములో నిత్యజీవితమంతయు నాటికలకు యితివృత్తమేననీ సంగీతసాహిత్యముల మేలు కలయిక నాటికప్రదర్శనమునకు విజయం చేకూర్చుతుందని అన్నారు. భగవత్సాక్షాత్కారము పొందుటకు కళలన్ని టివలెనేరంగస్థలమొక పవిత్రసాధనమన్నారు. తనకు పవిత్రస్థలియైన గ్రామంలో పెద్దఎత్తున నాటకోత్సవాలు నిర్వహింపబడటం సంతోషదాయకమని కార్యకర్తల నభినందించారు

ఐదురోజులలో 11 నాటికలు ప్రదర్శింపబడినవి

మార్చి 1వ తేదీన ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ వి. రామమోహన్‌కు పరిషత్తుతరపున అధ్యక్షులు శ్రీ తుమ్మల పల్లి సత్యనారాయణమూర్తి చందన శాంబూలాదులను నూలన వస్త్రముల నిచ్చి సత్కరించారు. సన్మానపత్రము సమర్పించారు. సన్మానసభకు తాడేపల్లి గూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఒ.పి. గోయింకా అధ్యక్షత వహించారు

సన్మానమునకు సమాధానమిస్తూ శ్రీ రామమోహన్ కళారంగములో తాను చేసినది స్వల్పమైనను తనయెడల చూపిన ఆదరణకు ప్రేమకు కృతజ్ఞత తెల్పారు.

బహుమతులు—విజేతలు

ఉత్తమ ప్రదర్శనము - సినీనటుడు శ్రీ కాంతారావుపిల్లు 'ఇంటిదొంగలు' ఫ్రెండ్స్ యూనియన్ - పెనుగొండ

ఉత్తమ ద్వితీయ ప్రదర్శనము— తాడేపల్లిగూడెం లయన్స్ క్లబ్ పిల్లు "ఉలిపికట్టె" శ్రీ భాస్కర ఆర్ట్స్ థియేటర్ పెరవలి. ఉత్తమనటుడు - సినీనటుడు శ్రీ ఎస్. వి రంగారావు రచిత పాత్ర. 'ఇంటిదొంగలు'లో రామేశం పాత్రధారి శ్రీ పి ఎస్.ఎన్. రెడ్డి, ఉత్తమ ద్వితీయనటుడు—సినీనటుడు చలంరచిత పాత్ర, "అగ్నిజ్వాల"లో "తిరుపతి" పాత్రధారి శ్రీకృష్ణమోహన్ ఉత్తమ నటి-సినీనటి కుమారి జయలలిత రచిత పాత్ర శ్రీశారదా ఆర్ట్స్ థియేటర్ భీమవరంవారి "అగ్నిజ్వాల"లో జానకి పాత్రధారిణి. శ్రీమతి వై. వద్మలత. ఉత్తమ ద్వితీయనటి-సినీనటి పాలకూరు జానకి రచితపాత్ర, రైల్వేకల్చరల్ ఎసోసియేషన్ భీమవరంవారి తెరవెనుకలో 'శ్రీమతి' పాత్రధారి కుమారి విజయలక్ష్మి ఉత్తమ హాస్యనటుడు-సినీనటుడు రాజబాబు రచిత పాత్ర. మిత్రకళాసమాఖ్య శివపోడుపాలెం వారి "పెళ్ళిబేరాలు"లో 'నారాయణ'పాత్రధారి శ్రీ ఎం. వి. పల్లంరాజు. ఉత్తమ విలన్-సినీనటుడు శ్రీ రాజనాల రచిత పాత్ర శ్రీ రామలక్ష్మణ ఆర్ట్స్ థియేటర్స్‌వారి "పాపకోసం"లో కైలాస్ పాత్రధారి శ్రీ నిట్టల కృష్ణమూర్తి, ఉత్తమరచన—సినీరచయిత శ్రీ అరుద్ర రచితపాత్ర "తెర వెనుక" రచయిత శ్రీ మాళల నారాయణరావు ఉత్తమ దర్శకత్వం—సినీడైరెక్టరు శ్రీ అదుర సుబ్బారావు రచితపాత్ర "ఇటిదొంగలు" దర్శకులు డాక్టర్ శ్రీ టి నరసింహారావు ఉత్తమ రంగాలంకరణ-సినీఆర్ట్ డైరెక్టర్ ఎస్. ఆర్. వాలి రచితపాత్ర శ్రీ గరికిపాటి రాజారావు మెమోరియల్ ఆర్ట్స్ థియేటర్సు రాజమండ్రివారి "దేశంకోసం"

ప్రత్యేకబహుమతులు

1. "దేశంకోసం"లో రాముపాత్రధారి శ్రీనీలపాల 2. "విషగోళం"లో రాధ పాత్రధారిణి కుమారి స్వరాజ్యలక్ష్మి 3. డయల్ నెం 2222 లో "బోయ" పాత్రధారి శ్రీడి వి. భద్రం 4 "ఉలిపికట్టె"లో కృష్ణవేణి పాత్రధారిణి కుమారిఎస్. చంద్రి 5 "అగ్నిజ్వాల"లో మేకప్ శ్రీ జవ్వాదిరామారావు. 6 "పంచనాదం"లో సంగీతమునకు శ్రీ చేకి ఆంజనేయులు

బహుమతిప్రదానం యువసినీనటులు శ్రీ వి. రామమోహన్ గారిచే జరిపింపబడినది

శ్రీ అడబాల వీరస్వామిరాజా శ్రీ బాబూరావు, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఓనమాలు

తిథి నిర్ణయము

ఆర్యా!

గణితశాస్త్రము. ఖగోళశాస్త్రము ధర్మశాస్త్రము తెలిసిన జ్యోతిషిదాన్ పండితులెల్లరు భూభ్రమణమును భూభ్రమణమువలన, యేర్పడు మేషాది చర (సాయన విషువత్) లిందువును, చిత్రానక్షత్ర ఆధారమున యేర్పడు మేషాదిస్థిర (అశ్వనీ నక్షత్ర ఆరంభస్థానము బిందువును గురించి వానియంతరములచే అయనాంశములుగా పరిగణించుచు లెనని నొక్కి చెప్పియున్నారు.

సూర్య సిద్ధాంతములో "అర్కాద్వినిస్సృతః ప్రాచీం యద్యాత్యహర్హాళ్ళశీ, తచ్చాంద్రమానమ్ జ్ఞైసు జ్ఞేయా ద్వాదశభిస్తిథిః తిథిం కరుణమ్ ద్వాహః డేరం సర్వక్రియాస్తథా, వ్రతోపవాస యాత్రాణాం క్రియా చాంద్రేణ గృహ్యతే"యని చెప్పబడి యున్నది. దీని యర్థము రవి చంద్రుల మధ్య దూరము 12 డిగ్రీలయినప్పుడు నొకతిథి యగుననియు అట్టి తిథులు 30 అయినప్పుడు 360 డిగ్రీలయి మాసమగునని తెలుసుకొనవచ్చు.

మరి అట్టి రవి చంద్రులను గురించుట యెటనగా "గోళం బధ్వా పరిక్షేత్ విక్షేప ధ్రువకాన్వితమ్" అను శ్లోకాధారముగా గోళ యంత్రమును కట్టి అక్షాంశ రేఖాంశలను గుర్తించి రవి చంద్రుల మధ్య దూరమెన్ని భాగాలున్నదీ పరీక్షించి తెలిసికొనితిథిని సాధించవలెను గాని గ్రంథములలో వున్నట్

అలీన విధానంలో సంకుచిత విధానం

భారత్, ఇరాక్ విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

భారత, ఇరాక్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ రాత్రి విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో అలీన విధానం కొనసాగాలన్న అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు.

ఆరుగుపొరుగు దేశాలతో సుహృద్భావ సంబంధాలను పెంపొందించడానికై శాంతి చర్చలు ప్రకటన అమలుకు కృషిచేస్తూ సాగించేటి దేశంలో భారత దేశం ఉన్నట్టు భారత విదేశాంగ మంత్రి శ్రీయం సి చాగ్లా ప్రకటనలో పేర్కొన్నారు. భారత పాకిస్తాన్ దేశాలమధ్య స్నేహసంబంధాలు పరస్పర విశ్వాసం పెంపొందడానికి శాంతి చర్చలు ఒప్పందం దోహదకారి కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు రెండు దేశాలమధ్య అపరిష్కృతంగా నిలిచి వున్న సమస్యలు విశేషాల పరిష్కారానికి ఉపకరించే శాంతి స్థాపనకు అమెరికా తోడ్పడగలదన్నారు.

వియత్నాం సమస్యపట భారత ఇరాక్ దేశాల విదేశాంగ మంత్రుల సంయుక్తప్రకటన ఆ దోళన ప్రకటిస్తూ ఉత్తర వియత్నాంపై జరుగుచున్న విమాన దాడులను బేషరతుగా విరమించాలని 1954వ సంవత్సరపు జెనీవా ఒప్పందాల ప్రాతిపదికపై వియత్నాం సమస్య పరిష్కారం చేయాలని సూచించింది.

జాంబియా పరిస్థితిపట్ల భారత, ఇరాక్ దేశాల విదేశాంగ మంత్రులు ఆందోళనను వ్యక్తంచేశారు ఏడెన్ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని తాము బలపరుస్తున్నట్టు వారు ప్రకటనలో పేర్కొంటూ ఏడెన్ సమస్య పరిష్కారానికి సమితి తీర్మానాలను పూర్తిగా అమలు జరపాలని కోరారు

దక్షిణ ఆఫ్రికాలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి తొలగిపోవడానికి అపార్థాలకు ప్రజలకు సత్వరస్వాతంత్ర్య యివ్వడం మంచిది అనే ప్రకటనకు వెంటనే ఒక వేదిని నిర్ణయించాలని వారు సూచించారు.

వియత్నామ్ శాంతి చర్చలపట్ల పెకింగ్ తీవ్ర వైఖరి

పెకింగ్ మార్చి 9 (యు ఎన్ ఐ డి పి ఏ)

పెకింగ్ హనోయి దక్షిణ వియత్నామ్ విమోచన సంఘటన మధ్య తలెత్తిన విభేదాలు సమసిపోయాయని అమెరికాతో శాంతి చర్చలు సాగించాలని కోరుతున్న వారిని మాట్లాడకుండా చేయడం జరిగిందని ఇక్కడ వార్తలు తెలుపుతున్నాయి.

ఉత్తర వియత్నామ్ విదేశాంగశాఖ దక్షిణ వియత్నామ్ విమోచన సంఘటన ఇటీవల వెలువరచిన ప్రకటన వియత్నామ్ విషయంలో చైనా అవలంబిస్తున్న కఠిన వైఖరికి అనుగుణంగానే ఉన్నాయని పెకింగ్ రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానాలు చెబుతున్నారు

చైనా-వియత్నామ్ సంబంధాలను చెడగొట్టడానికి సోవియట్ నాయకత్వం ప్రయత్నిస్తున్నదన్న పెకింగ్ ఆరోపణను హనోయి ఖండించలేదు అయినా గత రెండు రోజుల సంఘటనలు మాస్కోపై చైనా దెబ్బతీయడానికి సోవియట్ యూనియన్ చేసినయత్నం ఫలించలేదనే తెలుస్తున్నది.

హైదరాబాదులో సిగ్నలింగ్ ఫ్యాక్టరీ

రైల్వే చెలికమ్యూనికేషన ఇంజనీరు వెల్లడి

రాజమండ్రి మార్చి 9 (పి టి ఐ)

హైదరాబాదులో ఎలక్ట్రికల్ సిగ్నలింగ్ ఫ్యాక్టరీ నెలకొల్పే ప్రతిపాదనకు ఆమోదం లభించిందని దీని నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని చీఫ్ సిగ్నల్ చెలికమ్యూనికేషన్ ఇంజనీరు శ్రీ శ్రీనివాసన్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

రెండేళ్ళలో పని పికిందరాబాదు విజయవాడ రైల్వేసెక్షన్లలో సిగ్నలింగ్‌కు మీటనొక్కే పద్ధతిని ప్రవేశపెట్టడమవుతుందన్నారాయన ఈపద్ధతివల్ల క్యాబిన్ సిగ్నల్ వద్ద ప్రయిస్లు (వచ్చిపోయే రైళ్ళ గమనాలతరబడి ఆగడం తప్పిపోవడంతోపాటు వాటికి తగినంత భద్రతకూడ లభించుతుందని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు

గత అక్టోబరులో కొనసాగిన ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో దక్షిణ మధ్య రైల్వేలోని సిగ్నలింగ్ చెలికమూనికేషన్లగేరు విపరీతంగా దెబ్బతిన్నట్టున్నా దీనిఫలితంగా రైల్వేకు కోట్లరూపాయల ఆస్తినష్టమైనట్టునూ డిప్యూటీ చీఫ్ సిగ్నల్ ఇంజనీరు శ్రీ వి ఎ పి రావు తెలియచేసారు. దెబ్బతిన్న కమ్యూనికేషన్ యంత్రాలకు మరమ్మతులుచేయడానికి నియుక్తులైన బయటవారలమంది అహోరాత్రాలు పనిచేసి 12 రోజులలో వాటిని బాగుచేసారన్నారాయన.

తర్వాతజరిగిన బహుమతి ప్రదాన సభకు శ్రీ శ్రీనివాసన్ అధ్యక్షత వహించి కమ్యూనికేషన్ సమ్మెను మెరుగుపరచడానికి చాకచక్యతో పనిచేసిన వందమంది ఉద్యోగులకు రెండువేల రూపాయల మేరకు నగదు బహుమతులను యిచ్చారు.

పంజాబ్‌లో తిండిగింజల ధర తగ్గుదల

అమృతసర్ మార్చి 9 పిటిఐ

పంజాబ్‌లో ఏర్పడిన ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వ ప్రభావమా, అన్నట్టు ఇక్కడ తిండిగింజల ధరలు బాగా పడ్డాయి

గోధుమ ధర క్వింటాల్‌కు 15 రూపాయలు మొత్తంగా 4 రూపాయలు బార్లీ 8 రూపాయలు చొప్పున తగ్గాయి.

విశాఖపట్నం ఉపఎన్నికలో జనసంఘం పోటీ

రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్ మార్చి 9 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యవర్గం పార్లమెంటరీ కమిటీ సంయుక్త సమావేశ మార్చి 4 5 తేదీలలో వెల్లూరులో జరిగింది ఇటీవలి జనరల్ ఎన్నికలలో సర్వసాధారణంగా దేశం మొత్తంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసంఘం అనుసరించిన కార్యక్రమాన్ని విమర్శనాత్మకంగా సమీక్షించారు

రాష్ట్ర జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ కార్యదర్శి శ్రీ వెంకటామయ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్ వి ఎస్ శర్మ కౌన్సిల్ సభ్యులు శ్రీ వై పి రెడ్డి వి. రామారావు నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

లోక్‌సభకు అనే బ్లీకి ఎన్నికైన శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజీనామా చేస్తున్న విశాఖపట్నం అసెంబ్లీ స్థానానికి పోటీచేయాలని రాష్ట్ర జనసంఘ కార్యవర్గం నిర్ణయంగెకొన్నది

గోవధ నిషేధానికి కాంగ్రెసేతర ప్రభుత్వాల కృషి

పురీ జగద్గురువు శంకరాచార్య విజ్ఞప్తి

కటక్ మార్చి 8 (పి టి ఐ)

అనేక రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు గోవధ పూర్తి నిషేధాన్ని అమలుపరచాలని పురీ జగద్గురువు శంకరాచార్య నేడిక్కడ తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు పౌరసత్వాలు నూతన కాంగ్రెసేతర ప్రభుత్వాలకు గుణపాఠ కావాలని స్వామి వారన్నారు

పురీ జగద్గురు గత ఆరు రోజులుగా ఇక్కడ ఉన్నారు ఆయన కొద్దిగా అనారోగ్యంగా ఉన్నారు ఒక వెలరోజులపాటు విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు డాక్టర్లు సలహా ఇచారు

ఆకాశవాణి

శనివారం 11-3-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

ఉ 6-00 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6 10 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6 45 యువకళావళి 6 50 హాస్యగోష్ఠి నిలయవిద్వాంసులు 7 00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 గానమధుర 7-45 సుగమ సంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8 15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణ భారతి యువజనుల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రవధే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమము 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా 5-30 చిత్ర ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు ఉర్దూ (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు విరామసంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్షిత 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష (విజయవాడ నుండి రిలే) 7-45 వాటిక (విజయవాడ నుండి రిలే) 8-00 ప్రసంగం 8-10 పరిచయపత్రం 8-20 విజ్ఞానశాస్త్ర సమీక్ష (ఉర్దూ) 8-40 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోసైకిళ్ళు)

సా 5-30 నుండి రా 11-10 వరకు శనివారములు మాత్రము

విశాఖపట్నం

322.5 మీ (930 కిలోసైకిళ్ళు)

సా 5-30 నుండి రా 11-10 వరకు

(89.42 మీ 3355 కిలోసైకిళ్ళు) (హైదరాబాదు మాత్రమే)

ఉ 6-00 సైకతశాంతి ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోసైకిళ్ళు) 8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 నిలయవిద్వాంసుడు: వయొలిన్ 12-05 ప్రసార సమాప్తి.

మ 12.30 హైదరాబాద్ ఎ వలె 2-10 చిత్రసీమ 2-30 ఎస్ గోపాలరత్నం 3-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

62 50 మీ (4800 కిలోసైకిళ్ళు)

సా 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-20 నిలయ విద్వాంసుడు: వయొలిన్ 8-30 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 11-10 వాతావరణసూచన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ 6-00 వందేమాతరం సుప్రభాతం. ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముఖాలు 6-50 బజారు రవులు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (సీనియర్లకు) 7-30 పాలవెల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాద్యబృందం 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 తరుణ భారతి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా 5-30 భానికప్రకటనలు 5-35 ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందం 6-25 ముఖ్య ప్రకటనలు. 6-30 పంట సీమలు. 7-00 తెలుగులో వార్తలు 7-15 (హైదరాబాద్ వలె 7-30 విజ్ఞానశాస్త్ర సమీక్ష: 7-46 బందోవంత్ బాటిక 2వ భాగం 8-00 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము ఢిల్లీ నుండి రిలే 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 ప్రసార సమాప్తి. జనగణమన

మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణల పరిశీలనకు కమిషన్

ఒరిస్సా నూతన ప్రభుత్వ నిర్ణయం

భువనేశ్వర్ మార్చి 9 పి టి ఐ

1961 వస సత్వరంలో జరిగిన మధ్యంతర ఎన్నికలకూ వాలుగన జనరల్ ఎన్నికలకూ మధ్యకాలంలో మంత్రులపైన అధికారులపైన వచ్చిన అవినీతి ఆరోపణల గురించి దర్యాప్తు జరిపే నిమిత్తం ఒక కమిషన్‌ను నియమించాలని కేబినెట్ మంత్రివర్గం నిన్నటి తొలి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది

స్వతంత్రపార్టీ జనతా కాంగ్రెసు కలసి ఏర్పాటు చేసిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసి అంతరం అయిన నిర్ణయం గెకొన్నది

వీలైనంత త్వరలో నెలాఖరుకల్లానే మంత్రివర్గం నిన్నటి తొలి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది

స్వతంత్రపార్టీ జనతా కాంగ్రెసు కలసి ఏర్పాటు చేసిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసి అంతరం అయిన నిర్ణయం గెకొన్నది

వీలైనంత త్వరలో నెలాఖరుకల్లానే మంత్రివర్గం నిన్నటి తొలి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది

స్వతంత్రపార్టీ జనతా కాంగ్రెసు కలసి ఏర్పాటు చేసిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసి అంతరం అయిన నిర్ణయం గెకొన్నది

రాజస్థాన్: ముఖ్యమంత్రి సుఖాడియాకు అస్వస్థత

న్యూఢిల్లీ మార్చి 9 యు ఎన్ ఐ

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు తీవ్రమైన గుండెపోటు వచ్చినకారణంగా రాత్రిలో గడిచిన ఆయనను ఇక్కడి బిర్లా హాస్పిటల్‌లో చేరారు. నేటి మధ్యాహ్నం ఆయన ఆరోగ్య పరిస్థితిలో మెరుగుగా ఉన్నదని అధికారులు చెప్పారు

హృదయకోశానికి సంబంధించిన సమస్యలేమీ లేవని పరీక్షలు చేశామని పరిశీలనకోసం నిరీక్షిస్తామని గుండెజబ్బుల నిపుణుడు డాక్టర్ ఆర్ కె కిరోలీవాలా చెప్పారు

శ్రీ సుఖాడియా హృదయ కోశానికి తీవ్ర ఆలస్యం కలిగినట్టు తోస్తున్నదని డాక్టర్ కిరోలీ అన్నారు ఇది సమైనదిగు డెపోటు కాదు బహుశా అని ప్రశ్నించగా రక్తపరీక్ష ఫలిత మలిపేరకు మేము ఏమీ చెప్పలేమని డాక్టర్ కిరోలీ అన్నారు

శ్రీ సుఖాడియాకు ప్రమాదమేమీ లేదు ఆయన చెప్పారు

రెండుమూడు రోజులు పూర్తి విశ్రాంతి అవసరమని శ్రీ సుఖాడియాకు డాక్టర్లు సలహాచెప్పారు.

తొలి కార్యక్రమం ప్రకారం శ్రీ సుఖాడియా నేడు జైపూర్ తిరిగి వెళ్ళి కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకారం గురించి గవర్నరుతో సంప్రతింపులు జరపవలసి ఉన్నది

నిజాం మృతికి కార్పొరేషన్ సంతాపం

హైదరాబాద్ మార్చి 8 ఎ ఎన్ ఎస్.)

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నేడు జరిగిన సర్వసభ్య సమావేశంలో 7వ నిజామ్ మృతికి సంతాపం ప్రకటించింది కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ వి. సంజీవరాజ్ తీర్మానం ప్రతిపాదించగా శ్రీయుతులు కమ్రుద్దీన్ మజీద్ పద్మనాభన్ (ఇండి) నరసింహాచార్యులు (కాం) దానిని బలపర్చారు

శ్రీయుతులు నజీరుద్దీన్ అహ్మద్ ఇంపా బలమార్గి (పి ఎస్ పి) నిజాం నవాబు మృతికి సంతాపం ప్రకటించడం పట్ల అశేష తెలుపుతూ ప్రసంగించారు కొన్ని ప్రాంతాల్లో నిర్మాణానికి కారణభూతుడైన ఒకవ్యక్తి మృతికి సంతాపం ప్రకటిస్తే బ్రిటిష్‌వారి ఘనతకు నివాళులు అర్పించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేసారు నగర కార్పొరేషన్ తీర్మానంలో నిజాంను పెక్కు ప్రాంతాల నిర్మాణానికి కారణ భూతునిగాను ఉస్మానియా యూనివర్సిటీ వ్యవస్థాపకునిగాను గొప్ప పరిపాలనాదక్షునిగాను అభివర్ణించి ఆయన ప్రతిభకు జోహార్లు అర్పించింది.

తీర్మానం అమోదించిన మీదట సమావేశ సభ్యులు నిజాం మృతికి విచారసూచకంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. తర్వాత శ్రీ ఎస్, జి. జార్జ్ శ్రీ మాధవరావు అన్వారీల మృతికికూడ సంతాపం ప్రకటించారు సంతాప తీర్మానాలను సభ్యులు ఆమోదించిన మీదట సమావేశం కాయిదా పడ్డది.

మోర్తాడ్ యువజన సంఘం

మోర్తాడ్, మార్చి 8

మోర్తాడ్ యువజన సంఘ కార్యవర్గ సభ్యులుగా ఆదివారంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షులు శ్రీ మామిడ్యాల నర్సయ్య కోశాధికారి- యెల్లి త్యబారాయణ కార్యదర్శి- శ్రీ కోట హరిశ్చరిదర్

మాజీ అధ్యక్షులు శ్రీ చిలువేరు గంగాధర్ సంఘమునకు చేసిన సేవను గూర్చి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ లింబగిరి ప్రశంసించారు.

పశ్చిమ బెంగాల్ స్పీకర్, బిజయ్ కుమార్ బెనర్జీ ఎన్నిక

కలకత్తా మార్చి 9 (పి టి ఐ)

పశ్చిమ బెంగాల్ నూతన శాసనసభ తొలిసమావేశ నేటి ఉదయం జరిగింది. యు ఎల్ ఎఫ్ బలపరిచిన ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ బిజయ్ కుమార్ బెనర్జీని అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకున్నారు.

కాంగ్రెసు బలపరిచిన సెయ్యద్ కాజిమ్ అలీ మీరాకు 121 వోటు రాగా శ్రీ బెనర్జీకి 154 వోటు వచ్చాయి

బంగ్లా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హరిదాస్ మిశ్రా డిప్యూటీ స్పీకర్‌గా పోటీ జరిగింది ఎన్నికయ్యారు

నామినేట్ సభ్యులు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ పద్మజా నాయుడు నలుగురు ఆంగ్లో ఇండియన్లను రాష్ట్ర అసెంబ్లీకి నామినేట్ చేసారు

వీరు ఇద్దరు సీనియర్ న్యాయవాది హైకోర్టు జడ్జీ ఫారెస్ట్ శ్రీ సి. హిక్కీ - యిద్దరు గురు సభ్యులుకూడా నేడు ప్రమాణ స్వీకారం చేసారు.

జఖరోవ్‌కు ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ మార్చి 9 యు ఎన్ ఐ

మన దేశంలో తొమ్మిదిరోజుల పాటు పర్యటించి అంతరిక్ష సోవియట్ యూనియన్ ప్రధాన సైనికాధికారి జఖరోవ్ నేడు మాస్కో ప్రయాణమై వెళ్ళారు.

భారత సాయుధ దళాల అగ్రతన్ పి.పి. కుమార్ మంగళ ప్రభృతులు పాల్గొని సోవియట్ వద్దనుండి వీడ్కోలు చెప్పారు

రాజస్థాన్ అసెంబ్లీలో తమకు మెజారిటీ కలదని ప్రధానికి సంయుక్త సోషలిస్టు స్పష్టీకరణ

జైపూర్ మార్చి 9 యు ఎన్ ఐ

రాజస్థాన్ అసెంబ్లీలోని 184మంది సభ్యులలో 92మంది సభ్యుల మద్దతు తమకు ఉన్నదని సంయుక్త సోషలిస్టు పార్టీ ఉన్నట్టయితే ప్రభుత్వ ఏర్పాటుకు తమకు అధికారం కలదని పార్టీ పక్షనేత కాదని సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధానికి స్పష్టపరిచింది 92 మంది శాసనసభ్యులు ప్రతిపక్షంగా పోరాడు పరిచడానికి సిద్ధమేనని రాష్ట్రపతికి చెప్పమని అడగకు రాష్ట్రపతి అడిగినట్లేనని ఇప్పుడు సంయుక్త సోషలిస్టు మెజారిటీ సభ్యులలో వివాదం లేదని ఉండడం అనవసరమని ప్రకటనలో పేర్కొన్నారు

రాజస్థాన్ గవర్నరుసైతం మెజారిటీని కాదనలేదని కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు

రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితి ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనదని ఆరోపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సంయుక్త ప్రభుత్వం ఏర్పడినట్టే రాజస్థాన్‌లో సంయుక్త ప్రభుత్వ విధానమని ప్రకటనలో విమర్శించారు

నూతన రాష్ట్రపతి నిర్మాణంపై తీవ్రమైన చీలికలున్నప్పుడు కారణంగా రాష్ట్రపతి పాలనను ఏర్పాటుచేస్తారా అని ప్రశ్నించగా జాగ్రత్తగా అర్థంచేసుకోవడం లేదని శ్రీ కామరాజ్ అన్నారు

గాంధీ హత్యపై దర్యాప్తు:

పత్రి సమాచారాన్ని మొరార్జీ రహస్యంగా ఉంచారని ఆరోపణ

బొంబాయి మార్చి 8 (యు ఎన్. ఐ)

మహాత్మాగాంధీని హత్యచేసినందానికి అరిగిన కుట్రగురించి ముందే తెలిసిన సమాచారాన్ని తనకు తెలుకుండా రహస్యంగా ఉంచారని మాజీ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఎన్. ఎం కామ్టే నేడు సుప్రీమ్‌కోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ జె ఎల్. కపూర్ ముందు సాక్ష్యమిస్తూ చెప్పారు

గాంధీ హత్యకేసుకు సంబంధించిన కొన్ని అంశాల గురించి విచారణ జరుపడానికి కేంద్రప్రభుత్వం న్యాయమూర్తి శ్రీ కపూర్ ను నియమించింది

గాంధీ హత్యకేసులో నేరస్తులుగా రుజువైన నాథూరామ్‌గోడ్సే ఇంకా ఇతరులు మొదటినుండే అనుమానితుల 'జాబితాలో' ఉన్నారని, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బి జి ఖేర్‌కు శ్రీ మొరార్జీ దేశాయికి అందినసమాచారం మూడేలందిఉంటే రాష్ట్ర సి ఐ డి శాఖకు తెలిపేవాళ్ళమని బహుశా పోలీసులు ఈ కుట్రనుముందే భగ్నంచేసే వారని ఆయన అన్నారు.

హోంమంత్రి వెంటనే సమాచారాన్ని రాష్ట్ర సి. ఐ. డి శాఖకు తెలిపి ఉంటే పోలీసులు కుట్రను మొగ్గలోనే త్రుంచివేసేవారని ఆయన అన్నారు.

దర్యాప్తు సంఘం ఇంతవరకు లోకమాన్యతిలక్ మనుమడు కేసరిపత్రిక సంపాదకుడు అయిన శ్రీ జి. వి కేత్కర్ ఇంకా శ్రీ ఎం. జి. శాంతీకర్ సాక్ష్యాలను నమోదుచేసింది.

బొంబాయి సిటీ పోలీసు కమిషనర్‌కు కూడా ఈ విషయం తెలియజేయలేదని శ్రీ కామ్టే తన సాక్ష్యంలో చెప్పారు. సిటీ సి. ఐ. డి స్పెషల్ బ్రాంచిలో అప్పట్లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ జె డి. నగర్‌వాలాకు, దర్యాప్తు బాధ్యతలను అప్పగించారని ఆయన చెప్పారు అప్పట్లో బొంబాయి పోలీసుచట్టం ప్రత్యేకంగా ఉండేదని, నిందితులు పూనా వారు కావడంవల్ల వారు పంపియలేక పోయారని వ్యవహారం రాష్ట్ర సి ఐ డి శాఖకు అప్పగించవలసి ఉండెనని శ్రీ కామ్టే అన్నారు.

కాని ఈవిషయం గురించి శ్రీ నగర్‌వాలాను విచారించానని, శ్రీ మొరార్జీ దేశాయి ఆదేశాలుసారం తాను ఈవిషయం రహస్యంగా ఉంచానని ఆయన చెప్పారని శ్రీ కామ్టే తెలిపారు

ఆతర్వాత శ్రీ మొరార్జీని విచారిస్తే కమిషనర్ వల్ల "పని జరుగదన్న" కారణంచేత ఆయనకు తెలుపలేదని సమాధానం చెప్పారనికూడా శ్రీ కామ్టే వెల్లడి చేసారు

పోలీసు డి ఐ జి సహాయాధికారిని కాని ఈవిషయం గురించి అడిగినప్పుడు అనుమానితులగురించి తనకు తెలుసునని, కుట్రజరిగిన సమాచారం తనకు ముందు తెలిసే వారిని అరెస్టుచేసి హత్యజరుగకుండా చేసేవాడినని ఆయన అన్నారని శ్రీ కామ్టే న్యాయమూర్తికి చెప్పారు

శ్రీ దేశాయికి తెలిసిన సమాచారం మీకుముందే తెలిసిఉంటే హత్యను నిరోధించడానికి పంచేసి ఉండేవారనిన్యాయమూర్తి శ్రీ కామ్టేను ప్రశ్నించగా అనుమానితుల మీద. ఇతరులమీద నిఘా ఉంచి గాంధీజీ దగ్గరికి ఎవరు వెళ్ళినా అరెస్టుచేసేవాణ్ని శ్రీ కామ్టే సమాధానం చెప్పారు. వేరాన్ని నిరోధించడం అనుమానితులను బెదరగొట్టడం తన కార్యపద్ధతి అయిఉండేదని ఆయన చెప్పారు.

పూనా హిందూమహాసభ కార్యకర్తలలో గాంధీజీపట్ల 1947నుండే కొంత నిరసనభావంఉండేదన్న విషయం తన శాఖకు తెలుసునని హిందూమహాసభ కార్యకర్తలలో ఎవరెవరు గాంధీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారో తమకు తెలుసునని. అయితే హింసా చర్యలకు పూనుకున్నట్టు ఇదమిత్థంగారుజువులభించనిదే ఏం చెయ్యడానికి వీల్లేకుండా ఉండేదని ఆయన అన్నారు.

ప్రొఫెసర్ జైన్ శ్రీ మొరార్జీదేశాయికి తెలిపిన సమాచారం ముందేతనకు గానీ తనశాఖకుగానీ తెలిసిఉంటేగాంధీజీపై జరిగిన మదన్‌లాల్ అనుచరులందరిని అరుస్తుచేసే వాళ్ళమని శ్రీ కామ్టే అన్నారు. ఈ అనుమానితులలో నాథూరాంగోడ్సే కూడా ఒకడనిఆయన తెలిపారు.

విచారణ ఇంకా రేపుకూడా సాగుతుంది.

థాయిలాండ్‌లో కూడా గెరిల్లాల విజృంభణ

బాంకాక్, మార్చి 9 (యుఎన్ ఐ.పిటిఐ)

ఆగ్నేయాసియాలో ఇతర దేశాలతో పోల్చినపుడు, ప్రశాంత పరిస్థితులు నెల్లిలుతూ సుస్థిర ప్రభుత్వం ఉన్నదని ఇంతవరకు భావించబడుతున్న థాయిలాండ్‌లోకి గెరిల్లాలు తొలిసారిగా ప్రవేశించారు. నల్లరంగు పై జమాలు ధరించిన ఈ గెరిల్లాలు మెకాంగ్ నదిని దాటి థాయిలాండ్ భూభాగంలోకి వచ్చారు.

వియత్నామ్‌లోవలెనే ప్రజాస్వామోచన ఉద్యమం అనే పేరుతో థాయిలాండ్‌లో గెరిల్లాల పోరాటం ప్రారంభమైన సూచనలు ఇటీవల కొంతకాలంగా కనిపిస్తున్నాయి.

అయితే వియత్నామ్‌వంటి పరిస్థితి థాయిలాండ్‌లో ఏర్పడబోదని సైనిక పరిశీలకులు హామీ ఇస్తున్నారు. అయినప్పటికీ, అక్కడకూడా తొలిరోజులలో ఇదేరకమైన పరిస్థితి ఉన్నదని అంగీకరిస్తున్నారు.

థాయిలాండ్ ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు దారులు ప్రభుత్వ సైనిక దళాలతో గత జనవరి నుండి తీవ్రంగా పోరాటం సాగిస్తున్నారు

అక్కడ తిరుగుబాటుదారుల దౌర్జన్యానికి గురిఅవుతున్న వారందరూ అధికారులు ఉపాధ్యాయులు, పోలీసులు డాక్టర్లు మొదలైన ప్రభుత్వోద్యోగులే

పెద్దగా ప్రచారం లేకుండానే అమెరికా థాయిలాండ్ ప్రభుత్వానికి తోడ్పడుతున్నది. గెరిల్లాల గాలింపు కార్యక్రమంలో ప్రభుత్వానికి సహాయంగా హెలికాప్టర్లను, సైనిక సలహాదారులను, అమెరికన్ గూఢచారి సంస్థ పరిశీలకులను పంపుతున్నారు.

గెరిల్లాలకుకూడా విదేశీ సహాయం లేకపోలేదు. చైనా, ఉత్తరవియత్నామ్‌లనుండి ధనరూపంలోను, ఆయుధాల రూపంలోను ప్రచార సాహిత్య రూపంలోను గెరిల్లాలకు సహాయం అందుతున్నది.

వియత్‌కాంగ్ సంస్థవలె థాయ్ గెరిల్లాలకు కూడా రాజకీయ సంస్థ ఒకటి ఉన్నది అయితే అది అజ్ఞాతంగా పనిచేస్తుంది దానిపేరు "థాయ్ దేశాభిమానుల సమాఖ్య."

అమెరికన్ సైనికులనుండి స్వాధీనపరచుకొని లావోస్‌లో బ్లాక్ మార్కెట్టులో లభించే రైఫిళ్ళను, చైనీస్ తుపాకులను థాయ్ గెరిల్లాలు ఉపయోగిస్తున్నారు. బ్లూమౌంటెన్స్ అనే పుపాన్ పర్వతాలే వారికి ఉన్న ముఖ్యమైన ఆస్తి. పెట్టనికోటవలెఉండే ఆ పర్వతాలు దుర్భేద్యమైనవి కావడమే అందుకు కారణం.

ఉత్తరాల బట్వాడా పద్ధతిలో సంస్కరణకు ఏజన్సీ ప్రజల వ్యతిరేకత

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, మార్చి 9

రన్నరులద్వారా ఉత్తరాలుబట్వాడా చేసే పద్ధతిని మార్చి, ప్రభుత్వము వారు అమలుపరుచనున్న మాతన పద్ధతులకు ఇచ్చట ఏజన్సీ ప్రాంత ప్రజలు తీవ్రనిరసనను తెలియజేశారు

ఆ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు సరిగా లేనందున, ఉత్తరాలు సరియైన వేళకుచేరే అవకాశాలు లేవనీ, రన్నరుల ద్వారా రవాణా జరిపించడమే మంచిదనీ ప్రజలు భావిస్తున్నారు.

సరియైన రోడ్లు, వంతెనలనిర్మాణం ద్వారా రవాణాసౌకర్యాలు అభివృద్ధి పొందేవరకు, ఉత్తరాలు, సరియైన వేళకు గమ్యస్థానంజేరే అవకాశాలు లేవని వారు భావిస్తున్నారు.

సోవియట్ కార్మికులకు ఫ్యాక్టరీ అధిక లాభాలలో వాటా

మాస్కో, మార్చి 8 (ఎ ఎఫ్.ఎ)

సోవియట్ కర్మాగారాలలో పని చేసే కార్మికులలో నూటికి పదిమందికి లాభాలలో వాటాలుఇచ్చే కొత్తపద్ధతిని వర్తింపజేస్తున్నారు.

మామూలు వేతనాలుగాక ఎక్కువ శ్రద్ధగా పనిచేయడంల్ల వచ్చేలాభాలలో కొంతవాటా ఇస్తామనడంవల్ల అట్టి పద్ధతిని అమలుజరిపిన కార్మాగారాలలో ఉత్పత్తి 25 శాతం పెరిగినది.

ఇప్పుడు సోవియట్ యూనియన్‌లోని 250 కర్మాగారాలలో ఈ కొత్త పద్ధతిని అమలుజరుపుతున్నారు.

నీరద్ చౌధరికి కూపర్ బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 8 (యు.ఎన్ ఐ)

జీవిత చరిత్రలు, రాజకీయాలు చరిత్రలపై ఉత్తమ గ్రంథాలకు, లేక ఉత్తమ కవితకు ఇచ్చే డఫ్ కూపర్ స్మారక బహుమతిని ఈసారి నీరద్ సి. చౌధరికి ఇస్తున్నారు 200 డాలర్ల నగదు రూపంలో ఇచ్చే ఈబహుమతి భారతీయుడు పొందడం ఇదే మొదటి సారి.

మధ్యప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. నాయకుల అరెస్టు

ఉజ్జయిని మార్చి 9 (పి టి. ఐ)

మధ్యప్రదేశ్ ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన ఐ.ఎన్ టి యు. సి యూనియన్ అధ్యక్షుడు శ్రీ షహీదుద్దీన్ కురేషీ కార్యదర్శి శ్రీ మహేంద్ర సింగ్ మరి 63 మందిని డిపోనుండి బస్సులను పోనీయకుండా ఆపివేయడానికి ప్రయత్నించారన్న నేరంపై పోలీసులు నేడు అరెస్టుచేశారు.

స్థానిక ఎస్. ఆర్. టి సి బస్సు డిపోకు చెందిన 200 మంది కార్మికులు గత రెండు రోజులనుండి సమ్మె సాగిస్తున్నారు సమ్మె సాగించవద్దని లేబర్ కోర్టు నేడే శాశ్వాలిక ఉత్తర్వు జారీ చేసింది.

ఉజ్జయిని డిపో కార్మికులపట్ల సానుభూతి సూచకంగా ధార్, బర్వానీలో కూడా ఆర్. టి సి. సిబ్బంది సమ్మె ప్రారంభించినట్టు వార్తలు అందాయి

రాజస్థాన్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంయుక్త దళానికే అవకాశం

గవర్నర్‌ను ఆదేశించాలని రాష్ట్రపతికి మితవాదుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి. ఐ.

రాజ్యాంగంలోని అంశాలు అమలు జరిగేట్టు చూడాలని, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించే నిర్ణయాన్ని ఉప సంహరించుకొని సంయుక్తదళానికి అవకాశం కల్పించవలసినదిగా గవర్నర్‌ను ఆదేశించాలని రాష్ట్రపతికి మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఎన్నికలలోనోడినప్పటికీ ప్రజలతీర్పును ధిక్కరించి పదవీ కాంక్షతో కాంగ్రెస్ యత్నించడం ఆందోళనకరమైన విషయమని కార్యవర్గం తీర్మానించింది.

జైపూర్ పోలీస్ కాల్పులపై న్యాయ విచారణ జరపాలని కూడా కార్యవర్గం కోరింది.

గ్రామలక్ష్మి శిక్షణ శిబిరం

ఆదిలాబాద్ మార్చి 9

గ్రామలక్ష్మి శిక్షణ శిబిరాన్ని యాపాలగూడ గ్రామంలో మార్చి2వ తేదీన ఆదిలాబాదు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. గృహిణులు తమ తీరిక సమయంలో స్వల్పదాయాలను ఆర్జించుకుపే వృత్తులను నేర్చుకోవాలని రెడ్డి చెప్పారు.

వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి, పరిశుభ్రత అలవర్చుకోవాలని, బి.డి.ఓ రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు.

పంటలద్వారా వచ్చే కొద్ది పాటి రాబడులను దృష్టిలో ఉంచుకొని, బీదరికాన్ని పోగొట్టి సుఖప్రదమైన జీవితం గడపడం కొరకు కుటుంబ నియంత్రణ అనుసరించాలని జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు రాంరెడ్డి అన్నారు.

ఉపఎన్నికలో గజేంద్రగడ్కర్ పోటీ వార్తల ఖండన

బొంబాయి, మార్చి 9 (పి. టి. ఐ)

శ్రీ ఎస్. జి. బార్వే మృతి కారణంగా ఈశాన్య బొంబాయి లోక్ సభ నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికలో తాను అభ్యర్థిగా నిలువబోతున్నానన్న వార్త నిజంకాదని బొంబాయి యూనివర్సిటీ వైస్‌ఛాన్సెలర్ శ్రీ పి. బి గజేంద్రగడ్కర్ నేడు ఖండించారు.

విద్యా వ్యవస్థలో విప్లవకర మార్పులు అవసరం

కొఠారి అభిప్రాయం

కాన్పూర్, మార్చి 9 (పి.టి.ఐ)

దేశంలో విద్యావ్యవస్థను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగాఉండేట్టు చేయడానికి విప్లవకరమైన మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. కొఠారి అన్నారు.

కాన్పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ లో స్నాతకోపన్యాసం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

వ్యవసాయం, ఇంజనీరింగు శాఖల మధ్య సన్నిహిత సంబంధాలు ఉండాలనికూడా ఆయన అన్నారు.

బి. ఇ. పరీక్షలకు రుసుము చెల్లించడానికి గడువుతేదీలు

హైదరాబాద్, మార్చి 9

ఉస్మానియా యూనివర్సిటీ బి ఇ: డిపార్టు, బి ఎస్. సి పరీక్షలకు పరీక్ష రుసుము చెల్లించడానికి నిర్ణయించిన ఆఖరు గడువుతేదీని కూడా రుసుము చెలిచనివారు ఈక్రింది తేదీలలో పరీక్ష రుసుముతోపాటు పరీక్షదరఖాస్తుపత్రాలను పంపుకొనవచ్చును. పరీక్షలకు హాజరు కాగోరుఅభ్యర్థి మార్చి13న పరీక్ష రుసుముతోపాటు రుసుములో 50శాతం మొత్తాన్ని అదనంగా చెల్లించవచ్చు

ఆ రోజున రుసుము చెల్లించలేని అభ్యర్థులు పరీక్షరుసుముతోపాటు రుసుమునకు రెట్టింపుమొత్తాన్ని చెలించడానికి ఆఖరుగడువురోజు మార్చి 20వ తేదీ

మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికులు ఆరుగురి అరెస్టు

బొంబాయి మార్చి 9 (పి టి ఐ)

నాగపూర్ ప్రాంతంలో ఒకచోట విద్యుత్ తీగలస్తంభాన్ని బలవంతంగా పడిలించివేసి విద్యుచ్ఛక్తి సరఫరాకి అంతరాయం కలిగించారన్న కారణంతో మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులైన ఆరుగురు వ్యక్తులను నేడుఅరెస్టు చేశారు

ఇది "విధ్వంసక చర్య"అని స్పష్టంగా వ్యక్తమౌతున్నదని రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్ మజీదుల్లా పి. టి ఐ విలేకరితో అన్నారు. నాగపూర్ జిల్లాలో సంఘాల గ్రామానికి సమీపంగా ఈ సెలవ తేదీనాడు పై సంఘటన జరిగింది

పోలీసు పి. ఐ. డి. విభాగంవారు దర్యాప్తు జరిపిన అనంతరం, ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు

మాదన్నపేట విద్యార్థుల స్వపరిపాలనా దినం

హైదరాబాద్ మార్చి 9

మాదన్న పేట. ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు నిన్న స్వపరిపాలనా దినోత్సవము జరుపుకొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. దేవరాజుగారి పర్యవేక్షించారు.

వివిధ పథకాలకు సమితి నిధులనుండి ఆర్థిక సహాయం

తొలి కిత్లాగా పదిన్నర లక్షల డాలర్లు త్వరలో లభించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 9 (యు.ఎన్.ఐ)

దుర్గాపూర్ ఇంజనీరింగ్ కేంద్రాలలో మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధనా సంస్థలు లెలకోల్పడానికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి నిధులనుండి ఇండియాకు 10లక్షల 40వేల డాలర్లు సహాయం లభించనున్నది.

మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధనాభివృద్ధి సంస్థను దుర్గాపూర్‌లోను, ఇతర కేంద్రాలు వేర్వేరుప్రదేశాలలోను నెలకొల్పే కార్యక్రమం ఐక్యరాజ్యసమితి ఆర్థిక సాంఘిక అభివృద్ధి సంస్థ ఆధ్వరాన సాగుతుంది.

మదరాసు రాష్ట్రంలో లోహాల పరిశోధన శిక్షణ పద్ధతుల అభివృద్ధి పథకాల కోసం మరో 10 లక్షల 20 వేల డాలర్లు ఆర్థికసహాయ కూడా లభించనున్నది

వివిధ రకాల ప్రాజెక్టులకుగాను మొత్తం 18కోట్ల 61లక్షల డాలర్లు సహాయం ఇండియాకు అందజేయాలని ఐక్యరాజ్యసమితి అభివృద్ధిసంస్థ ఇటీవలి న్యూయార్క్ సమావేశాలలో నిర్ణయించింది.

కర్నూలు కెమెరా క్లబ్బు ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు మార్చి 9

గతఆదివారంనాడు జరిగినకర్నూలు కెమెరా క్లబ్బు సమావేశంలో జిల్లాజడ్జి శ్రీ వెంకటరత్నం అధ్యక్షుడుగాను మెడికల్ కాలేజి పాథాలజీ ప్రొఫెసర్ శ్రీ పి.హోదా కార్యదర్శిగాను డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు శ్రీఅప్పారావు కోశాధికారిగాను ఎన్నికైనారు. సభ్యులుగా ఎన్నికైనవారిలో శ్రీయుతులు వి. రామచంద్రన్, ఆర్.వి. శేషాద్రి ఉన్నారు.

ధూళిపాళ్ళ గ్రామ సర్పంచ్ హత్య

(ఆంధ్రభూమి విలేకరి)

నరసారావుపేట మార్చి 9

ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న ధూళిపాళ్ళ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ లక్కారుపల్లి తిరుపతయ్య వారి యింటిదగ్గర గత సోమవారం ఉదయం హత్య చేయబడ్డారు. తిరుపతయ్య జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగాను చాదావు గత 15 సంవత్సరాలుగా ధూళిపాళ్ళ గ్రామ సర్పంచ్‌గాను నిర్వహిస్తున్నారు

హత్యకు గ్రామంలో కక్షలు కారణమని అనుకుంటున్నారు

తిరుపతయ్యగారి వయస్సు 43 సంవత్సరాలు భార్య ముగ్గురు పిల్లలు తల్లి ఉన్నారు.

బక్రీద్‌కు జీతం నష్టం లేకుండా సెలవు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ మార్చి 9

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) దుకాణాలు వ్యాపార సంస్థల చట్టం క్రింద 1967 మార్చి 22వ తేదీన "బక్రీద్" పండుగరోజు పనిచేస్తున్న చట్టం పరిధులో వున్న ప్రాంతాలలోని దుకాణాలు, వ్యాపార సంస్థలలో పని చేసే ఉద్యోగులందరికీ జీతం నష్టం లేకుండా సెలవు దినంగా ప్రకటింపబడింది. కాబట్టి ఆ రోజున తమ వద్ద పని చేసే ఉద్యోగులకు జీతం నష్టం లేకుండా సెలవు ఇవ్వవలసిందిగా దుకాణాలు వ్యాపార సంస్థల యజమానులకు విజ్ఞప్తి చేయడమవుతున్నది.

హెచ్చు స్టైపెండ్‌కోసం హౌస్‌సర్జన్ల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 9

హౌసీ సర్జన్లు పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు యిస్తున్న స్టయిపెండ్ మొత్తాలను పెంచడంజరుగుతుందని రాష్ట్రశాసనసభలో ప్రభుత్వం యిచ్చిన హామీని అమలుపర్చడంలో అధికారులు అవలంబిస్తున్న మందకొండి పద్ధతులపట్ల రాష్ట్రంలోని 12 వందలమంది హౌస్ సర్జన్లు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

ప్రతినెల 150 రూపాయల మేరకు యిస్తున్న స్టైయిపెండ్ మొత్తాన్ని రెండు వందల రూపాయలకు పెంచే ప్రతిపాదనను నిలుపుదలచేసినట్టు క్రిందటి నెలలో ప్రభుత్వ ఖర్చుద్వారా హౌస్ సర్జన్లకు తెలియచ్చింది.

రేపు ఇక్కడ జరుగనున్న రాష్ట్ర హౌసీ సర్జన్ల సంఘ సమావేశం సంస్థ ఈ సందర్భంలో గైకొనవలసిన భవిష్యత్ చర్యలగురించి చర్చిస్తుంది.

గత నవంబర్ లో హౌసీ సర్జన్లుపోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు నిరవధికంగా సమ్మె చేయడానికి నిర్ణయం గైకొన్నారు. మార్చినెలనుండి హౌసీ సర్జన్ల స్టైయిపెండ్ మొత్తాలు 50 రూపాయలకు పెంచడం అప్పటి నుండి అరుగుతుందని పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు కూడ స్టైయిపెండ్ యివ్వడం అవుతుందని శాసనసభలో ప్రభుత్వంయిచ్చిన హామీ దృష్ట్యా వీరుభయులు నిరవధిక సమ్మె నిర్ణయాన్ని విరమించుకొన్నారు.

పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ వి. గోపాలకిషన్ ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ తమ సంఘం తెలిపిన కనీస కోర్కెలను ప్రస్తావించారు. వాటి సాధ్యతకు గైకొనవలసిన చర్యలగురించి గ్రాడ్యుయేట్ల సంఘం వచ్చే శనివారం ఇక్కడజరిగే సమావేశంలో నిర్ణయం తీసుకొంటుదన్నారాయన. పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్యార్థులకు నెలకుకనీసం 300 రూపాయల స్టైయిపెండ్ ఏర్పాటు చేయాలని సంఘం తన కోర్కెలలో పేర్కొన్నదన్నారు.

హౌస్ సర్జన్లు పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు అస్పత్రులలో నిర్వహిస్తున్న ఉద్యోగ విధులు దైనందిన కార్యకలాపాలను డాక్టర్ గోపాలకిషన్ వివరిస్తూ హౌసీ సర్జన్లకు నెలకు 150 రూపాయల మేరకు స్టైయిపెండ్ చెల్లిస్తున్నారని, పోస్టుగ్రాడ్యుయేట్లకు స్టైయిండ్ రూపంలోగాని మరోవిధంగాగాని యితవరకు ఏమీ ముట్టచెప్పడం లేదని ఆయన అన్నారు.

కర్నూలు మెడికల్ వాలేజి హాస్టల్ కార్నికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 9

గత సోమవారంనాడు కర్నూలు మెడికల్ కాలేజి హాస్టల్ దశమవార్షికోత్సవం. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ యస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగినది ఈ సందర్భంలో విద్యార్థులు హాస్టల్ ఆవరణలో చక్కని కళాప్రదర్శనం ఏర్పాటుచేశారు.

సమావేశానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఆర్ట్స్‌కాలేజి మాజీ ప్రధానాచార్యులు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి విచ్చేశారు.

హాస్టల్ వార్డెన్ డాక్టర్ ఎ కృష్ణమాచారి వార్షిక నివేదిక సమర్పిస్తూ ఇతరత్రా కొన్ని భవనాలను అద్దెకు తీసుకొని కొంతమంది విద్యార్థులకు వసతి ఏర్పాటుచేసినా విద్యార్థులకు తగినంత వసతిలేదన్నారు. మహిళల హాస్టల్ వార్డెన్ డాక్టర్ సి. సీతాదేవి తమ నివేదికలో కొంతమంది విద్యార్థినులకు జనరల్ అనుపతి వార్డులలో నివసించుటకు అనుమతించినందులకు అనుపతి సూపరింటెండెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి కార్యదర్శులు శ్రీ డి మల్లికార్జునయ్య కుమారి అరుణా కాండెత్ కూడా నివేదికలు సమర్పించారు.

డాక్టర్ వెంకటేశ్వర్లు తమ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థి వసతి గృహాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదనీ హాస్టల్ భవనంపై మరొక అంతస్తు నిర్మించుటకు ఇదివరలో అనుమతి లభించి ఉన్నప్పటికీ నిర్మాణం ప్రారంభించుటకు సాధ్యం కాలేదనీ చెప్పారు. ఈసంవత్సరం తన శక్తివంచన లేకుండా కృషిచేసి హాస్టల్ విస్తరణ పని ప్రారంభమయ్యేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు

ప్రభుత్వ మహిళాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె హేమలత వివిధ పోటీలలో నెగ్గిన వైద్యవిద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

కేంద్రంనుండి హెచ్చు సహాయానికై యత్నం

బెంగాల్ శాసనసభలో ఆర్థికమంత్రి జ్యోతిబసు వాగ్దానం

కలకత్తా మార్చి 9 (పిటిఐ)

వాలుగవ ప్రణాళిక నిమిత్తం కేంద్ర సహాయం పంపిణీలోని అసమానతలను గురించి కేంద్ర ప్రభుత్వంతో త్వరలోనే గట్టిగా చర్చించాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

రాష్ట్ర శాసన సభలో ఆర్థిక మంత్రి శ్రీ జ్యోతిబాసు నేడి విషయం ప్రకటిస్తూ, ప్రణాళిక నిమిత్తంసహాయాన్ని కేటాయించే విషయంలోపశ్చిమబెంగాల్ ప్రత్యేక సమస్యలను అవసరాలను కేంద్రం తగినంతగా దృష్టిలో ఉంచుకొన్నట్లు కనపడటం లేదని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు;- మొత్తం కేంద్ర సహాయాన్ని జవాబాదారుపాలో కేటాయించటం ద్వారా బెంగాల్ కు 200 కోట్ల రూపాయలు లభించవలసి ఉన్నది. ఈ పద్ధతి ప్రకారం మొత్తం సహాయంలో 70 శాతం కేటాయించడం జరుగుతుంది. మిగిలిన 30 శాతంలో (1050 కోట్లు) పశ్చిమ బెంగాల్ కు 35 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది జవాబా నిష్పత్తి వల్లలభించవలసినదానికన్నా ఈ దిగువ రాష్ట్రాలకు క్రింద పేర్కొన్న మొత్తాలను అదనంగా లభింప చేయడం జరిగింది.

ఆంధ్ర 77 కోట్లు, గుజరాత్ 47 కోట్లు, మధ్యప్రదేశ్ 102 కోట్లు, మద్రాసు 60 కోట్లు మైసూర్ 87 కోట్లు, పంజాబ్ 68 కోట్లు, రాజస్థాన్ 105 కోట్లుకి ఉత్తర ప్రదేశ్ 86 కోట్లు

ఇతర రాష్ట్రాలకు వాటి అవసరాలను పురస్కరించుకొని కేటాయించినందుకు తప్పు పట్టబోవడం లేదు. బెంగాల్ విషయంలో కూడా తగినంతగా రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకోలేదన్న విషయం మాత్రమే చెప్పదలచుకొన్నాము.

544 కోట్ల పెట్టుబడిలో రాష్ట్ర ప్రణాళిక రూపొందించాలని ప్రణాళికా సంఘ పరిశీలక బృందం సూచించగా దానిని 522 కోట్లకు తగ్గించడమేకాక కలకత్తా పర్వత ప్రాంతాలు, సుందరమైనటు వంటిప్రత్యేకప్రాంతాల పథకాలన్నిటి కూడా దానిలోనే చేర్పుటం జరిగింది.

రాష్ట్రానికి ఉన్న నిధులు 225కోట్లు కేంద్ర సహాయం 235 కోట్లు మొత్తం 460 కోట్ల రూపాయల రూపాయల పెట్టుబడి మాత్రమే ప్రణాళికకు లభిస్తుంది అందుచేత 522 కోట్ల పెట్టుబడిమేరకు సహాయం చేయవలసిందిగా పూర్వపు రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

బెంగాల్ రాష్ట్రంపాలుగవ ప్రణాళిక పెట్టుబడి పరిమితి నిర్ణయం కావలసిఉన్నది. తగినంతగా కేంద్ర సహాయానికై కేంద్రంలో చర్చలుజరపవలసి ఉన్నవి.

అభివృద్ధి పథకాలపై రాష్ట్రాలమధ్య చర్చలు

అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్రాల మధ్య పరస్పర చర్చలు జరగాలని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ సూచించారు. న్యూయార్క్ టైమ్స్ విలేకరితో శ్రీ ముఖర్జీ పై విధంగా అన్నారు.

ఈ సూచన ముఖ్యంగా కాంగ్రెసేతర పార్టీలమంత్రి వర్గాలున్న రాష్ట్రాలకు ఉద్దేశించినదని. కాంగ్రెస్ ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు సైతం వర్తిస్తుందనీ అధికారప్రతినిధి వేడువివరించారు.

శ్రీ అజమ్ ముఖర్జీకి దేశంలో వివిధరాష్ట్రాలనుండి వివిధ వర్గాలకు చెందిన ప్రజలనుండి రోజూ వందలాదిగా అభినందన లేఖలువస్తున్నాయి. అందులో పలువురు మహిళలు వ్రాసిన లేఖలు కూడా ఉన్నాయి. అభినందన లేఖలు పంపుతున్న వారిలో 8 నుండి 80 సంవత్సరాల వయసుకల వారి వరకు ఉన్నారు.

గోమంతక్ పార్టీకి జనసంఘ మద్దతు

పానాజీ మార్చి, 9 పి టి ఐ

గోవాదామన్, డయ్యూ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను పోటీకి పెట్టాలని నిశ్చయించుకున్న భారతీయ జనసంఘం ఇప్పుడు మహారాష్ట్ర గోమంతక పార్టీ అభ్యర్థులను బలపరచాలని నిర్ణయం గైకొన్నది.

అభిప్రాయ సేకరణ జరిగిన కొద్ది రోజులలోనే ఎన్నికలు వచ్చాయి. కాబట్టి ప్రజలు స్పష్టంగా ఆలోచించుకోవడానికి వ్యవధి లేకుండా పోయిందని గోవా జనసంఘ పార్లమెంటరీ బోర్డు ప్రకటనలో పేర్కొన్నది.

ఎన్నికల పిటిషన్లకు గడువుపై వివరణ

న్యూఢిల్లీ, మార్చి 9 (యు. ఎన్. ఐ)

ఎన్నికల పిటిషన్ పెట్టదలచిన వారు ఎన్నికల చట్టంలో ఇటీవలచేసిన సవరణ ననుసరించి ఫలితం ప్రకటన జరిగిన వాటిమండి 45 రోజులలో పలహైకోర్టులోగానీ లేదా జుడీషియల్ కమిషనర్ సమక్షంలోగాని దరఖాస్తు దాఖలు చేయవలసి ఉంటుంది పిటిషనర్ దాఖలు చేయవలసిన ధరావతు 2000 రూపాయలు.

వియత్నామ్‌పై చర్చలకు అమెరికా సంసిద్ధత

ప్రభుత్వప్రతివిధి స్పష్టీకరణ

వాషింగ్టన్ మార్చి 9 (రాయిటర్)

వియత్నామ్ యుద్ధ పరిసమాప్తిని సాధించడానికి చర్చలు జరిపేదుకు అమెరికా సిద్ధమేనని ప్రెసిడెంట్ జాన్సన్ ఆయన ప్రధానసలహాదారులు స్పష్టంచేశారని నిన్న ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధిపర్కొంటిరి.

ప్రస్తుత పరిస్థితిలో శాంతిచర్చలు ప్రారంభించడాని ప్రభుత్వంసిద్ధంగా లేదని వైట్ హౌస్ మాజీ సలహాదారు మైల్ సింగర్ చేసిన ప్రకటనకు సమాధానంగా ప్రభుత్వ ప్రతినిధి జార్జి క్రిస్టియన్ పై ప్రకటనచేశారు.

బేషరుతుగా చర్చలు సాగించడానికి ఇవాళకూడాసిద్ధమేనని మైల్ సింగర్ ఆరోపణ నిరాధారమని ఐక్యరాజ్య సమితిలో అమెరికా రాయబారి జాన్సన్‌ను కలుసుకున్న తర్వాత ప్రకటించారు

పార్టీ నాయకులతో పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 9 (యు ఎన్ ఐ)

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జాయిల్ సింగ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ గ్యాన్ సింగ్ రారెవాలా నేడిక్కడ పార్టీ నాయకులతో పంజాబ్ రాజకీయ పరిస్థితిని గురించి చర్చ జరిపారు వారు ప్రధానిని కాంగ్రెస్ అధ్యక్షుడిని, స్వరణ్ సింగ్‌ను కలుసుకున్నారు.

నగరంలో బాలల వసంతోత్సవం

హైదరాబాద్, మార్చి 9

బాలల వసంతోత్సవం సందర్భంగా 1967 మార్చి 6వ తేదీన జవహర్ బాలభవన్ బహిరంగ రంగస్థలంలో సమావేశం జరిగింది. ఆర్థిక, విద్య, వాణిజ్య పన్నులశాఖలమంత్రి జవహర్ బాలభవన్‌బోర్డు అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ముఖ్యఅతిథిగా ఉన్నారు.

జవహర్ బాలభవన్ మాపరిశోధకుడు కుమారి కె. శారదాదేవి, ముఖ్య అతిథికి ఉపన్యాసకులు శ్రీ ఎన్. రాఘవరావుస్వాగతంచెప్పగా జవహర్ బాలభవన్‌కు సంబంధించిన వివిధకార్యక్రమాలను గూర్చి వివరించారు.

బాలలుఉన్నత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునే అవకాశం కల్పించే విధంగా జవహర్ బాలభవన్ తమ కార్యక్రమాలను రూపొందించుకుంటుందని ఆమె అన్నారు. జవహర్ బాలభవన్‌లో గ్రంథాలయం, ఈతకొలను, జలచరాలకు సంబంధించిన సరస్సులు సంగీత నాటక క్లబ్ మొదలైన విభాగాలను గూర్చి శ్రీ ఎన్. రాఘవరావు బాలలకు వివరించారు. జవహర్ బాలభవన్‌లో అనతికాలంలోనే ప్రారంభించనున్న యితర కార్యక్రమాలను గూర్చి కూడ ఆయన తెలియజేశారు.

ముఖ్యఅతిథి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ హైదరాబాదు బాలలదీ వేనలు తనకులభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. బాలలు పనిచేసేవా. ఏమి మాట్లాడివా నిష్కల్మషంగానిండు హృదయంతోను ప్రేమ పూర్వకంగాను చేస్తారని ఆయన అన్నారు. జవహర్ బాలభవన్ కల్పించే ఉత్తమ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలని బాలలకు పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బాలలు పాఠశాల చదువులతోపాటు, ఇతర రంగాలకు కూడ తమ వ్యాపృతిని విస్తరింపజేసినప్పుడు భవిష్యత్ జీవితంలో ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపొందించుకోగలుగుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఆయన పశ్చిమదేశాల విద్యార్థులను గూర్చి ఉదహరించారు. తల్లిదండ్రులు బాలలు ప్రదర్శించే ఉత్సాహం, ప్రోత్సాహం పైననే జవహర్ బాలభవన్ విజయం ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు.

ఆ తర్వాత జవహర్ బాలభవన్‌లో జరిగిన పోటీలలో నెగ్గిన వారికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు. బాలల వసంతోత్సవం సందర

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్, నేషనల్ రేయాన్స్ షేర్ల ధర తగ్గుదల

బొంబాయి, మార్చి 9

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నిదానంగా జరిగింది. ఇడస్ట్రియల్స్ వాటాల ధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి

డివిడెండ్ తగుస్థాయిలో ఉన్నందున ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్స్ వాటాలధర 276-00 నుండి 260-00కి తగ్గింది. తాతాస్టీల్ స్వల్పంగా తగ్గి 111-25 వద్ద ముగియగా ఇండియన్ బరన్స్ వాటాలధర 15-08 వద్ద మెరుగుగా ఉంది. హిందుస్తాన్ మోటార్స్ వాటాల ధరకు 17-08వద్ద మద్దతు లభించలేదు.

కాటన్ చెక్‌స్టయిల్స్‌లో సెంచరీ మిల్స్ వాటాలలో డివిడెండ్ హెచ్చు స్థాయిలో ఉండడంతో వాటి ధర 685-00కి పెరిగింది. నేషనల్ రేయాన్స్ కంపెనీ డివిడెండ్ ప్రకటించబోయే తరుణంలో వాటి వాటాలధర 635-50 వద్ద తగుస్థాయిలో ఉంది. స్టాండర్డ్ మిల్స్ వాటాలధరలో మార్పు 5-00 రూపాయలు పరిమితమై 419-00 వద్ద ముగిసింది

ఇండియన్ డెస్టఫ్ 221-50 వద్ద తాతా మిల్స్ 18-68 వద్ద నిశ్చలంగా ఉన్నాయి

కాటన్ చెక్‌స్టయిల్స్:- అహ్మదాబాద్ అడ్వాన్స్ 94-00; అశోక్ 1-06 అనుబంధ హి 25-00; బి ఎం కాటన్ 123-50 బొంబాయి డెయింగ్స్ 47-40; 47-20 (0-20 తగుదల) సెంట్రల్ ఇండియా 39-00 కాంచన్ 685-50; 686-58 డాన్ 97-50 ఎల్బర్ 215-00; లిప్టన్ 47-00 ఫిన్లే 207-50, గోకక్ 158-00; ఇండియా యునైటెడ్ పవర్ 0-66; ఇండియా యునైటెడ్ ఈక్విటీ 4 00; ఇండోర్ 210-00: ఖటాన్ 125-60 కోహినూర్ 205-00; 205-50; మిల్స్ 125-50; మొరార్జీ 197-00; మైసూర్ 15-76; న్యూగెట్ ఎస్టరన్ 125-00; ఉస్మాన్ షాహి 22-00; ఫోనిక్స్ 139-00; పోద్దార్ 6-84; శ్రీనివాస్ 165 00; సింథెక్స్ 117-00 స్టాండర్డ్ 419-50 419-00 (0 50 తగుదల):

స్వదేశీ 160-00 154 00 (1-00 తగ్గుదల) స్వదేశ్ 181-00 182-00 తామిల్ 31-00 31-50

ఎలెక్ట్రికల్స్: అహ్మదాబాద్ 92-00, అంబాలాల్ 115-50. 116-00, బొంబాయి సిబర్సన్ 102-00. తాతా హైడ్రో 117 50 117-50 తాతా పవర్ 122-00 122-50

సిమెంట్స్:-అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 132-00 ఒరిస్సా 11-08, 11-00 శ్రీ దిగ్విజయ్ 185 00.

స్టీల్స్ -ఇండియన్ బరన్స్ 15 04 15-08 ముకంద్ 13-00 తాతా స్టీల్ ఈక్విటీ 111-50. 111-25 7½ శాతం తాతా స్టీల్ రెండవ ప్రిఫరెన్స్ 82-20.

ఇంజనీరింగ్:- జెస్కాక్ 159-00 కూపర్ 128 00 లార్సెన్ అండ్ టుబ్రో 18-12 టెల్కో 208-75 208-25 టెక్ స్టయిల్ మషినరీ 19-24 వోల్టాస్ 203-50. 202-50

పిప్పి గ్రూప్‌గేట్ ఈస్టరన్ 15-88 సిండియా 14-12 14 68

డైస్ అండ్ కెమికల్స్: అపర్ డైకెమికల్స్ 161-25. ఇండియన్ డెస్టఫ్ 233 00 221-50 పోలీ కెమికల్ 98-00 98-50. తాతా కెమికల్ 19-84 19-68

సుగర్స్ - బేలాపూర్ సుగర్ 83-00 84-00 భోపాల్ 8-44 మహారాష్ట్ర 113-50. పాల్లు 587-00 శ్రీ భగీరథ 18-76 వాల్‌చంద్ నగర్ 119 00

మిశ్రమజాతులు:-బొంబాయి బర్మా 42-00 42-50 గ్వాలియర్ రేయాన్స్ 30-40 హిందుస్తాన్ మోటార్స్ 17-04 17-08, ఇండియన్ కాపర్ 2-82, 2-86 ఇండస్ట్రియల్ ఇన్వెస్మెంట్స్ 72-00 నేషనల్ రేయాన్స్ 547-00 535-50 11-50 తగుదల) పాల్సన్ 155-00. ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 276-00 260-00.16-00 తగ్గుదల, శివజాజీ పూర్ 14-52 14-46 సిర్పూర్ పేపర్ 12-96 తాతా ఆయిల్ 52-80 52-50, వెస్టర్న్ కోస్ట్ పేపర్ 114-00.123-50.విమ్‌కో 151-50.

నగదు జాబితా :-

కాటన్ చెక్‌స్టయిల్స్ :- మహబూబ్ 549-75 బరోడా రేయాన్స్ 94-50. సౌత్ ఇండియా విస్కోజ్ 127-00

బ్యాంకులు ఇన్సూరెన్స్:- బ్యాంక్ ఆఫ్ బరోడా 94-50 బ్యాంక్ ఆఫ్ ఇండియా 100-00 సెంట్రల్ బ్యాంక్ 50-30 యునైటెడ్ కమర్షియల్ 66-00, న్యూఇండియా అస్యూరెన్స్ 50-70.

ఇంజనీరింగ్స్:- హిందుస్తాన్ అల్యూమినియమ్ 28-65, అసోసియేటెడ్ బేరింగ్స్ 101-00 మాడెక్ లాల్ 168-00 సాండిక్ ఏషియా 172-00 మాడెక్ లాల్ మాన్యుఫ్యాక్చరింగ్ 890-00. టెలిఫోన్ కేబుల్స్ 11-76 డైస్-కెమికల్స్-ఫార్మస్యూటికల్స్:- బేరియం 61-00, కలర్ కెమికల్ 46-00. ధరంగ్రధ కెమికల్ 108-50. పిల్ 120-50 సాండోజ్ ఇండియా 18-48. సింథెటిక్స్ 103-50.

ఇతరములు: - హిందుస్తాన్ లీవర్ 18-76. సియట్ టైర్స్ 102-50. బొంబాయి ఆక్సిజన్ 57-00, గామన్ ఇండియా 9-48, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ 98-00 మాగ్నెట్స్ 140-00యునైటెడ్ కార్బన్ 96-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- 5½ శాతం (1978) మహారాష్ట్ర 98-70, 3 శాతం (1966) (కన్వర్షన్) కేంద్ర రుణం 54-20, నేషనల్ డిఫెన్స్ బంగారం బాండ్లు (1980) 82-50.

ప్లాట్లు అమ్మకం

1. చార్ మినార్ సమీపమున మెయిన్ రోడ్డు మీద సికింద్రాబాద్‌లో ప్లాట్లు, ఇండ్లు, వెటర్ మెట్ లేకుండా అన్ని వసతులతో డాక్టర్లకు లెక్చరర్లకు డి ఎమ్ ఆర్ లాబ్ స్టాఫ్‌కు సౌకర్యవంతమైన పావులకు, నివాసములకు తగియున్నవి.
2. లాలాపేట ప్రాంతములకు అనుకొనియున్న ప్లాట్లు. బస్ స్టాండ్‌కు కొద్ది గజములలో మౌలాలి రైల్వే జోన్ మరియు స్టేషనుకు దగ్గరగా ఉన్నవి, అన్ని సౌకర్యములతో వెటర్ మెంట్ లేకుండా ఉన్నవి.
3. రామ్‌తాపూర్‌లో వెటర్ మెంట్ లేకుండా అమోదించిన ప్లాట్లు అవహార్ లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీ సమీపమున కొదిప్లాట్లు మాత్రమే గలవు.
4. పురోభివృద్ధి చెందిన నిజాంనగర్ కాలనీలో ఒక ప్లాట్లు కొనే వారికి హరా సింగ్ సొసైటీ నుండి రుణం పొందే అవకాశం కలదు.

సంప్రదించండి:

శ్రీనివాస ప్రాపర్టీ ట్రేడర్స్

ఫోన్: 47059 స్టేషన్ రోడ్, కాచిగూడ, హైదరాబాద్.

అమ్మకం

ప్రాగాటూల్స్ సమీపమున కొత్త లోకల్ పూర్‌లో చుట్టూ ప్రహరీ మరియు మూడు వైపుల రోడ్ గలిగియున్న 364 చ. గజముల ప్లాట్ అమ్మకమునకు గలదు. సంప్రదించండి: 42017

బి. మల్లయ్య, ఉ. 9.00 నుండి 12-00 గం, మధ్యన.

(ఆర్. 4192)

హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్

(పశువుల వధశాల విభాగము)

ప్రకటన

హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ పశువుల వధశాలల్లో వధ్యరుసుమును వసూలుచేసే హక్కులకు పలువురు ధరావతు చెల్లించి కార్పొరేషన్ పశువుల వధశాల వార్షిక వేలం 18-3-67న మధ్యాహ్నం 12 గంటలకు కార్పొరేషన్ ఆరోగ్యశాల మెడికల్ ఆఫీసర్ వారి కార్యాలయంలో జరుగును. వేలంలో పాల్గొనదలచినవారు పాటముందు ధరావతును చెల్లించాలి.

ధరావతు చెల్లింపు తదితర వివరాలపై వివరాలు కావాలంటే హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ పశువుల వధశాల విభాగంలో కార్యాలయ పనివేళలలో పొందవచ్చును.

మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్

బీహార్ ప్రభుత్వ ఖజానా ఖాళీ

కొత్త ముఖ్యమంత్రి సిన్హా వెల్లడి

పాట్నా మార్చి 9 (పి టి ఐ)

బీహార్‌లో ఏర్పడిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఖాళీఖజానా మాత్రం లభించినదనీ, అంతకాక రాష్ట్రంలో అహారకొరత రెండవ తీవ్రసమస్య అని ముఖ్యమంత్రి శ్రీ మహామాయాప్రసాద్ సిన్హా నేడు చెప్పారు.

రాష్ట్రంలో ఆకలిబాధలు సంభవించకుండా నూతన ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించగలదని ఆయన వక్కాణించారు.

బీహార్‌లోని కరువుబాధితులకు సహాయం చేసేందుకు విదేశాలు దురదృష్టవశాత్తు ఎప్పుడైనా ఇట్టి పరిస్థితి వారికి గనుక ఏర్పడితే బీహార్‌లోని ప్రతివ్యక్తి వారిని ఆదుకోగలరని విశ్వసించవచ్చునని శ్రీ సిన్హా చెప్పారు

నూతన మంత్రివర్గ సభ్యుల గౌరవార్థం, పాట్నా హైకోర్టు నాలుగవ తరగతి సిబ్బంది ఇక్కడ లంచ్‌లోతుల కాలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సిన్హా పై విధంగా చెప్పారు

హైకోర్టు డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ రాజేశ్వర్‌ప్రసాద్ మండల్ ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు స్వాగతం చెప్పారు.

కేంద్రంలో మంత్రిగా, ప్రధానిగా ఇందిర వైఫల్యం

హెచ్. వి. కామత్ వ్యాఖ్య

వాగపూర్, మార్చి 9 (యుఎన్ఐ)

సమాచారశాఖ మంత్రిగాను తదుపరి ప్రధానిగాను కూడా శ్రీమతి ఇందిరాగాంధీ విఫలిర్యహణలో ఫలులైనారని, ప్రధానిగా ఆమె కొనసాగడం కాంగ్రెసేతర శక్తులన్నిటి పార్లమెంటు మాజీ సభ్యుడు పరిపాలనాసంస్కరణల కమిషన్ సభ్యుడు అయిన శ్రీ హెచ్. వి. కామత్ నేడు ఇక్కడ అన్నారు.

పరిపాలనా సంస్కరణలసంఘం అధ్యక్షుడుగా శ్రీ మొరార్జీ దేశాయ్ సౌమ్యుడుగా కనిపిస్తారని ఆయన అన్నారు.

అంటే అవసానదశలోఉన్న కాంగ్రెసును విచ్ఛిన్నం కాకుండా వారిద్దరిలో ఎవరూ కాపాడలేరని శ్రీ కామత్ అన్నారు.

యు. పి. శాసనసభలో కాంగ్రెస్‌కు మెజారిటీ ఉన్నట్లు గుప్తావాదన

న్యూఢిల్లీ, మార్చి 9 (పిటిఐ)

కాంగ్రెస్‌లో చేరాలని 24 మంది ఇండిపెండెంట్ శాసన సభ్యులు నిర్ణయించుకొన్న కారణంగా కాంగ్రెస్‌కు మెజారిటీ చేకూరిందని యు.పి. లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ సి బి గుప్తా నేడిక్కడ ప్రకటించారు

ఈ ఇండిపెండెంట్లలో రిపబ్లికన్ స్వతంత్రపార్టీ అభ్యర్థులుగా పోటీచేసిన, వారు ఉన్నారని ఆయన అన్నారు.

425 మంది సభ్యులుకల యు. పి. శాసన సభలో కాంగ్రెస్ బలం ఇప్పుడు 223 అనీ, కనీస మెజారిటీకంటే 10 స్థానాలు అధికమనీ శ్రీ గుప్తా అన్నారు

కాశ్మీర్‌లో ఇప్పటికి 18 ఎన్నికల పిటిషన్లు

న్యూఢిల్లి, మార్చి 9 (యుఎన్ ఐ)

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం నుండి ఇంతవరకు ఎన్నికలకమిషన్‌కు 18మన్నికల పిటిషన్లు అందినవి. అవన్నీ కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటించడాన్ని పురస్కరించుకుని వచ్చినవే.

స్టాక్ ఎక్స్ఛేంజి నేడు మూసిఉంది.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, మార్చి 9

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో నేటి షేర్ల ముగింపు ధరలు.

సుగర్స్:- ఇ.ఐ.డి. ప్యారీ 15-37.

ప్లాంటింగ్స్:-టైలాస్ 5-05.

టెక్‌స్టయిల్స్:- సౌత్ ఇండియా విస్కోజ్ 127-50. ధనలక్ష్మి మిల్స్ 130-00.

మిశ్రమ జాబితా:-శేషసాయి పేపర్ 5-92, కిర్లెయన్స్ జనపనార 6-05, సెంచియట్ మిల్స్ 12-50, అపోలో టైరేటెడ్ బ్యాట 16-75, టెక్స్ టూల్స్ 64-75. ఫైజర్ లిమిటెడ్ 26-50.

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

లక్ష్మి (50) 100-00 (100).

వాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:-

కొత్తారి షుగర్స్ 5-95. 5-85, బి బి. 8-50, లాయల్ 25-00 ప్రీమియర్ ఫెర్టిలైజర్స్ 5-50, కార్బోరండమ్ యూనివర్సల్ 0-90. పి. టి. ఆర్. అండ్ టి 11-52 కలాసా 3-01. నీలమలై 5-95, ఉరిస్సా సిమెంట్స్ 10-60. విస్కి 190-00, మద్రాసు రబ్బర్ 11-75.



ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్దాక్ అల్ పాషాని మార్చి 8వ తేదీ వాడు ఢిల్లీలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నప్పటి దృశ్యం

జీతంలో 30 శాతం తాత్కాలిక సహాయంగా ఇవ్వాలని ఆర్. టి. సి. సిబ్బందికోర్కె

27 వ తేదీ నుండి నిరాహారదీక్షలు ప్రారంభించాలని నిర్ణయం

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 9

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బందికి 30 శాతం తాత్కాలిక సహాయం మంజూరు చేయాలన్న కోరికను అంగీకరించకపోతే మార్చి 27 వ తేదీ నుండి వారు నిరాహారదీక్షలు ప్రారంభిస్తారని సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్ నేడిక్కడ చెప్పారు

అప్పటికి కూడా తమ కోరికను అంగీకరించకపోతే, తమ యూనియన్ కేంద్ర సంఘం ఏప్రిల్ మొదటి వారంలో సమావేశమై తమ కోరికను పాటించకపోవడానికి అవలంబించవలసిన విధానాలను గురించి నిర్ణయిస్తుందని ఆయన చెప్పారు

ఈ కోరికను అంగీకరించడం వల్ల కార్పొరేషన్ అదనంగా 60-70లక్షలు ఖర్చుచేయవలసి ఉంటుందని శ్రీమక్దుమ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. దీనివల్ల సుమారు 17 వేల మంది ఉద్యోగులు లాభపడుతారని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం రేట్లను పెంచుకూ తమసిబ్బంది జీతాలు పెంచకపోవడంలో న్యాయం లేదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ కొత్త బడ్జెట్

(2వ పేజీ తరువాయి)

వీటిని పరిశీలిస్తామని వివరంగా ఆయన చెప్పారు.

మాజీ ఆర్థికమంత్రి వ్యాఖ్య

పాత ప్రభుత్వం రూపొందించిన బడ్జెటునే కొన్ని రాజకీయవ్యాఖ్యానాలతో అసెంబ్లీలో ప్రవేశపెట్టారని పశ్చిమ బెంగాల్ ఆర్థికశాఖ మాజీమంత్రి శ్రీ శైలకుమార్ ముఖర్జీ వ్యాఖ్యానించారు. కొత్తప్రభుత్వం తన కార్యక్రమాలద్వారా ఈ వ్యాఖ్యానాలు నిజమని రుజువు చేసుకోవాలని మాత్రమే తాను అశాంతిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుని విమర్శ

ప్రతిపక్షమైన కాంగ్రెసు పార్టి నాయకుడు శ్రీ ఖగేంద్రనాథ్ దాస్ గుప్త మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగం అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రచారంలో భాగంలాగా ఉన్నదని తమ స్వంత సిద్ధాంతాలను దీనిలో మరొకమారు చెప్పుకొన్నారని, ఈ బడ్జెట్ వల్ల ఏదో ఘనకార్యం సాధించగలరని ఆశించరాదని ఆయన అన్నారు.

అంగ్లోఇండియన్ నామినేటెడ్ సభ్యుడు శ్రీ క్లిఫర్డ్ హిక్స్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగంచాలా అసక్తికరంగా ఉన్నదని అన్నారు, ప్రస్తుత పరిస్థితులను తట్టుకోవడానికి ప్రభుత్వం సాహసోపేతమైన చర్యలకు పూనుకుంటున్నదని ఆయన అన్నారు.

సూర్యుని గురించి పరిశోధనలకై ఉపగ్రహ ప్రయోగం

న్యూఢిల్లీ, మార్చి 9 (యు.ఎన్ ఐ)

సూర్యునిగురించి పరిశోధనలు జరపడంలో తోడ్పడే ఒక ఉపగ్రహాన్ని అమెరికా నిన్న ప్రయోగించినది. ఈ ఉపగ్రహం 350 మైళ్ళ దూరంలో తిరుగుతున్నది.

కేదారం ఆలయంలో మే 5న అర్చనలు పునః ప్రారంభం

సంద్రప్రయాగ్, మార్చి 9 (పి. టి. ఐ.)

కేదారంలోని కేదారేశ్వరుని ఆలయాన్ని వచ్చే మే 5న తిరిగి తెరుస్తారు గంగోత్రి, బదరీనాథ్ పుణ్యక్షేత్రాలలోని దేవాలయాలను కూడ వరుసగా వచ్చేనెల 27న, మే 7న తిరిగి తెరుస్తారు.

రాజస్థాన్ గవర్నరును, సుఖాడియా మంత్రి వర్గాన్ని తొలగించాలి

రాష్ట్రపతికి జనతాపార్టీ నాయకుని విజ్ఞప్తి

జైపూర్, మార్చి 9 (పి టి ఐ.)

రాజస్థాన్ ప్రస్తుత గవర్నర్‌ను, సుఖాడియా మంత్రివర్గాన్ని తక్షణమే తొలగించవలసి దిగా జనతాపార్టీ నాయకుడు "ప్రజాస్వామ్య రక్షణ సంఘం" కన్వీనర్ అయిన శ్రీ కుంభరామ్ ఆర్యా నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

సంయుక్తదళపు మాత్రమే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించి ఉండవలసిందనీ కొన్ని కారణాలవల్ల గవర్నర్ అనిర్ణయం గైకొనడంలో విఫలులైనారనీ, దానిని మార్చగల వారు రాష్ట్రపతి ఒక్కరేనని శ్రీ ఆర్యా అన్నారు.

పరిస్థితి పూర్తిగా చెయిజారి పోకముందే మెజారిటీపార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు నిర్ణయించవలసినదిగా రాష్ట్రపతికి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి అయిన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన రాష్ట్రాలగవర్నర్ల మార్పు

పార్లమెంటు సభ్యుడు ఉత్తమ్‌సింగ్ దుగల్ సూచన

న్యూఢిల్లి మార్చి 9 (పిటిఐ)

కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలు ఏర్పడిన రాష్ట్రాలలో ప్రస్తుతపు గవర్నర్లను తొలగించాలని అకాలీదళ్ సభ్యవర్గానికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉత్తమసింగ్ దుగల్ నేడిక్కడ ప్రకటించారు.

అయారాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి కొత్త వారిని గవర్నర్లుగా నియమించాలని ఆయన కోరారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో కాంగ్రెస్ తమ వారిని గవర్నర్లుగా ఉంచడం సముచితంకాదని ఆయన అన్నారు.

విశ్రాంతి తీసుకోవాలని నాథ్‌పాయికి సలహా

న్యూఢిల్లీ, మార్చి 9 (పి.టి.ఐ).

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు లోక్ సభ సభ్యుడు శ్రీ నాథ్‌పాయి కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని నేటి సాయంకాలం ఆయనను పరీక్ష చేసిన వెల్లింగ్టన్ ఆసుపత్రి డాక్టర్లు సలహా ఇచ్చారు. శ్రీ నాథ్‌పాయి తీరిక లేకుండా పనిచేయడంవల్ల అలసటగా ఉన్నందువల్ల ఆయన వైద్యులచే పరీక్ష చేయించుకొన్నారు.

నేడు పి ఎస్ పి. కేంద్ర కార్యాలయం ఒక పత్రికా ప్రకటన చేసూ రేపు ఇక్కడ ప్రారంభం కానున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో శ్రీ సాయి పాల్గొనలేరని తెలియజేసింది. అయితే లోక్ సభ కొత్త సమావేశం ప్రారంభం అయ్యే నాటికి ఆయన మామూలుగా కార్యక్రమాలలో పాల్గొంటారని ఈ ప్రకటనలో వివరించింది.

ఈయేడు ఇండియాకు ఎక్కువ ధాన్యాల సహాయం అవసరం

రోమ్, మార్చి 9 (ఎ పి)

ఈయేడు భారతదేశంలో పంటలు బాగానే ఉన్నప్పటికీ ఇదివరకంటే ఈయేడు ఇండియాకు ఎక్కువ ఆహార సహాయం అవసరమని భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రితత్వశాఖ సలహాదారు శ్రీ రామ్‌శరణ్ అన్నారు.

మైసూరు మంత్రివర్గ జాబితాపై ఢిల్లీలో నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లి, మార్చి 9 (పి. టి ఐ)

మైసూరు నూతన మంత్రివర్గంలో పనెండు లేదా పదముగ్గురు మంత్రులు ఎనిమిది తొమ్మిది మంది డిప్యూటీ మంత్రులు ఉంటారని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు పి.టి.ఐ. విలేకరితో అన్నారు.

డిప్యూటీ మంత్రులను నియమించడంలో యువకులకు, కొత్తవారికోసం రికి స్థానం కల్పించదలచినట్టు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ నిజలింగప్ప తమ మంత్రివర్గం జాబితా గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలతో సంప్రతింపులు జరిపారు. మంత్రివర్గం జాబితాకు దాదాపు ఖరారు రూపం ఏర్పడినదనీ అయితే జాబితాను బెంగుళూరు నుండి మాత్రమే ప్రకటించగలమని ఆయన చెప్పారు.

డార్జిలింగ్‌లో స్వల్ప భూకంపం

డార్జిలింగ్, మార్చి 9 (యు.ఎన్.ఐ)

నేటి ఉదయం 11-45 గంటలకు ఇక్కడ భూమి స్వల్పంగా కంపించినది. ఆస్తినష్టం జరిగినట్టు వార్త లేమీరాలేదు.

పరిపాలనా వ్యవస్థ మార్పునకు మద్రాస్ ప్రభుత్వ సంకల్పం

ముఖ్యమంత్రి అన్నాదురై ప్రకటన: ప్రజల అభ్యర్థనల పరిశీలనకు హామీ

మద్రాసు మార్చి 9

ప్రజల అభ్యర్థనలను పరిశీలించకుండానే త్రోసిపుచ్చే పద్ధతికి మారుగా సమగ్రమైన పరిశీలనకు వీలుకలిగే రీతిలో పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాలని తమ ప్రభుత్వం సంకల్పించినట్టు మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడిక్కడ ప్రకటించారు.

డి ఎమ్. కె. నాయకత్వాన ఉన్న మద్రాసునగర కార్పొరేషన్ నూతన మంత్రివర్గం గౌరవార్థం ఏర్పాటుచేసిన పౌరసన్మానసభలో ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజల కష్టనిష్ఠురాలను శ్రద్ధగా వినడం ప్రభుత్వ కర్తవ్యమని శ్రీ అన్నాదురై అన్నారు.

ఏదైనా సమస్య కష్టసాధ్యంగా భావించినప్పుడు ప్రజలకు నివేదించి వారి సలహాపొందటానికి వెనుదీయబోనని ఆయన అన్నారు.

పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం త్రోసిపుచ్చిన మద్రాసు నగర అభివృద్ధి పథకాలన్నిటిని పునః పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానంచేశారు.

నగరకార్పొరేషన్‌కు ఇతోధికంగా ఆర్థికసహాయం చేయవలసి దిగా ముఖ్యమంత్రికి మేయర్ విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాలు కాదన్న తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వ స్థాపనయత్నం

సి. బి. గుప్తకు కామరాజ్ సలహా

న్యూఢిల్లీ, మార్చి 9 (యు.ఎన్.ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసేతర పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంలో విఫలమైన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి యత్నించాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ యు. పి. లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తకు సలహా ఇచ్చారు.

కావలెను

ఫాక్టరీలో పనిచేయుటకు. మంచి నడవడి కలిగి, 2 లేక 3 సం॥ సర్వీసు కల వ్యక్తులు కావలెను.

పలయువారు

భారతి ఉడ్ ఇండస్ట్రీస్

రేడియోలకు, రేడియో గ్రాములకు అందమైన ఆధునిక ఉడెన్ కాబినెట్లు తయారు చేయువారు.

-: సంప్రదించండి :-

5-1-595 సఫదర్‌జంగ్ గల్లి, తురుప్‌బజార్, హైద్రాబాద్

ఫోన్ : 46907

(R-4198)

హైదరాబాద్ రేస్ క్లబ్

మలక్ పేట, హైదరాబాద్ రేసు కోర్సులో దిగువ పనులకు సీల్డు టెండర్లు 22-3-1967 మధ్యాహ్నం 1-0 గంట వరకు అందునట్లు కోరబడుచున్నవి. అట్టి వాటిని అదేరోజు 1-30కు తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	ధరావతు పైకం	పూర్తిచేసే గడువు	టెండర్ డాక్యుమెంట్లు ఖరీదు	టెండర్ డాక్యుమెంట్లు అమ్మే గడువు
1.	సర్దార్ విలా ప్యాలస్ రెండ తనిల భవనమును స్వంత ఖర్చుతో నేల మట్టానికి పడగొట్టినతరువాత విప్పతీయ బడిన వస్తువులన్నిటిని కొనుట మరియు చెత్తను రేసు కోర్సు బయట పారపోయుట.	200/-	3 నెలలు	2/-	ఆది వారంలు నెలవులు మినహా ఇంచి 13-3-67 నుండి 20-3-67 వరకు.
2	ప్లాన్‌లో గుర్తు పెట్టిన ప్రహారంబౌట్ హౌసెస్. అనుబంధించినస్టేబిల్స్‌ను తమ స్వంతఖర్చుపై నేల మట్టంకుపడగొట్టిన తరువస్తువులన్నిటి కొనుట మరియు చెత్తను రేసు కోర్సు బయట పారపోయుట.	100/-	3 నెలలు	2/-	

(1) నిబంధనలు షరతులలో టెండర్ డాక్యుమెంట్లు పైన పేర్కొన్న పైకం (వాపసు చేయనిది)చెల్లించి మలక్ పేట హైదరాబాద్ రేసు కోర్సు కార్యాలయంనుండి పొందవచ్చును.

2) ఉద్దేశ్యంగల టెండర్ దారులు ధరావతు పైకమును నగదు లేక క్రాస్ చెక్కు ద్వారా చెల్లించవలెను.

(3) భవనములను మలక్ పేట హైదరాబాద్ రేసు కోర్సులో పని రోజులలో ఉదయం 10-0 నుండి, 5-0 గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును.

ఎస్. బషీరుద్దీన్ అహమ్మద్

కార్యదర్శి: హైదరాబాద్ రేస్ క్లబ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండర్ నోటీసు

దిగువ కట్టడపువసులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లను ప్రసిద్ధి వహించిన సంస్థలవద్ద నుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండరు ప్రతి దానికి నియమితమైన తేదీలలో సా. 3 గం. వరకు హైదరాబాదు ప్రధానస్థానంగాగల మెడక్ సర్కిల్ ఆర్. & బి పి డబ్ల్యు. డి సూపరింటెండింగు ఇంజనీరు వారికి చే స్వీకరించబడును అదేరోజు సాయంత్రము 3-30 నిలకు టెండరు తెరువబడును. టెండరుల అధికార ప్రతినిధులు హాజరు అగుటకు అనుమతించబడును.

1	2	3	4	5	6	7	8	9	10
క్ర సం	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	భయానక ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ రాయు సమయములో చెల్లించవలసిన (సెక్యూరిటీగా) మొత్తము	పని పూర్తి చేయు కాల పరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు వస్తువులోసహా	టెండరు స్వీకరించు తేది	టెండరు అమ్మకపు తేది	టెండరు కోరకు అప్లికేషన్ స్వీకరించు తేది
1.	యామ్‌నూర్ జి॥-వరంగల్లు వద్ద స్టాక్ మెస్ ప్రెసింగు సెంటరు భవన కట్టడము	L. S	రు. 42,500/-	7½% F. S. D. మరియు A. S. D. కొరకు వసూలుచేయబడును.	6 మాసములు	రు. 20-40	14-3-67	7-3-67 నుండి 13-3-67 వరకు	13-3-67

ప్లాన్లు స్పెసిఫికేషన్లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకము వస్తువులతోసహా ఏదేని ప్రెజరీలో గాని, బ్యాంకులోగాని ఈ దిగువ ముద్రత్తులో అమకట్టిన చాలాను చాకలుచేసి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయువేళలో ప్రతి ఉదయము 10-30 నుండి సాయంత్రము 5-00 గం. వరకు పొందవచ్చును.

U-Remittances—Cash remittances & III Other Remittances. Items adjustable by P.W.D Offices—C—In favour of Executive Engineer, R&B వరంగల్లు

తె. కృష్ణమోహన్‌రావు

సూపరింటెండింగ్ ఇంజనీర్

(ఆర్. & బి.) మెడక్ సర్కిల్ హైద్రాబాద్.

రాజీకైకామరాజ్ పరిణామం

(1వ పేజీ తరువాయి)

జరపడానికి నేను వాయిదా వేశాను

ప్రశ్న: అసలు రాజీకి ఉన్న అడ్డంకేమిటి?

సమా: అడ్డంకెక్కడిది?

ఇంకా నిర్ణయం గైకొనలేదని మొరార్జీ ప్రకటన

శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి రాత్రి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నాయకత్వానికి పోటీచేసే విషయంపై తాను ఇంకా నిర్ణయం గైకొనలేదని అన్నారు.

నాయకుని ఎన్నికపక్షగీపంగా జరగాలన్న కాంగ్రెస్ అధ్యక్షుని కోర్కెను దృష్టిలో ఉంచుకోగలనని ఆయన అన్నారు.

మీరు ఏ నిర్ణయమూ గైకొనలేని స్థితిలో ఉన్నారని ఒక విలేకరి అనగా శ్రీ మొరార్జి అదేమీ కాదన్నారు.

ప్రశ్న: నేడు కాని రేపు కాని శ్రీమతి గాంధీ మీరూ కలుసుకొనే అవకాశం ఉన్నదా?

సమా: నేడు సమావేశం జరుగదు రేపటిసంగతి చెప్పలేను.

ప్రశ్న: పోటీ చేయాలని నిర్ణయిగైకొన్నారా?

సమా: ఇంకా లేదు.

ప్రశ్న: రాజీప్రతిపాదనలేవో చేశారని తెలిసిందికదా అక్కడ ఊహాగానాలు సాగుతున్నాయి

సమా: వాక్దేమీ తెలియదు.

ప్రశ్న: మీరింకా నిర్ణయమే గైకొనలేదు. ఇప్పుడు దేశానికి వెంటనే నిర్ణయాలు గైకొనే ప్రధాని కావాలి

సమా: నేను తగినవాడిని కానని మీరనుకుంటున్నట్టయితే ఆమాటే చెప్పవచ్చు.

ప్రశ్న: కామరాజ్‌తో ఇతరులతో మీరే విషయాలు చర్చిస్తున్నారో చెప్పగలరా?

సమా; అవేక ముఖ్య విషయాలు చర్చించాను.

ప్రశ్న: రాజీ పరిష్కారంగా మీకే మైనా ఇస్తామన్నారా!

సమా: ఎవ్వరూ ఏమీ ఇస్తానన లేదు

ప్రశ్న: అటువంటి ప్రతిపాదన చేయడానికి అవకాశముందేదా?

సమా: మీరు వాస్తవ విషయాలకు దూరంగా ఊహాగానాలలోకి వెడుతున్నారు

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండాలని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి ఉప ప్రధాని పదవి ఇవ్వాలని అన్నది నిన్న చర్చకు వచ్చిన రాజీ ప్రతిపాదన. ఈ ప్రతిపాదనను శ్రీమతి ఇందిర వర్గం వారు వ్యతిరేకిస్తున్నారని తెలుస్తున్నది శ్రీ మొరార్జికి మంత్రివర్గంలో రెండవ స్థానం లేదా ఉపప్రధాని పదవి ఇవ్వటం వారికి అయిష్టమై కాదట నాయకత్వానికి ఎన్నుకోబడేవ్యక్తికి పూర్తి స్వేచ్ఛ ఉండాలని ముందు పరతులేని విధించకూడదని వారి అభిప్రాయం.

కొంతమంది సభ్యులు ఎన్నిక రోజుకు ఒకవారం ముందుగానే పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిపించడానికి రిక్విజిషన్ ఇచ్చే ప్రయత్నంలో ఉన్నారు కామరాజ్‌కు బలాన్ని చేకూర్చడమే ఈ చర్య లక్ష్యం.

బెంగాల్ పోలీసు అధికారులకు ముఖ్యమంత్రి హితవు

కలకత్తా, మార్చి 9 (పి.టి.ఐ)

రాష్ట్రంలోని పోలీసు బలగం ప్రజలకు సేవచేయాలనే భావనతో పనిచేసి తీరాలని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ రాష్ట్రపోలీసు ఉన్నతాధికారులతో సమావేశంలో ఉద్బోధించినట్టు తెలుస్తున్నది

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తోసహా ఉన్నతాధికారులు ఈసమావేశానికి హాజరైనారు.

ప్రజలతో పోలీసుశాఖ సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలనీ అవినీతిని ఈ శాఖలో నిర్మూలించవలసిందనీ ఆయన వారికి హితబోధ చేశారు

జైపూర్‌లో ప్రశాంతత

(1వ పేజీ తరువాయి)

త్రం మూడేసిగంటలవరకు కర్ఫ్యూ విడలించారు. ఆసమయం ప్రశాంతంగా వేగడిచింది.

కర్ఫ్యూ విడలించిన సమయంలో మహారాణి గాయత్రీదేవి నగరంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రశాంతంగా ఉండవలసిందని ప్రజలకు ఉద్బోధించారు

చవాన్‌కు వాజపేయి విజ్ఞప్తి

జనసంఘ నాయకుడు శ్రీ ఎ.బి. వాజపేయి నేడు దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌ను కలుసుకొని ఈ నెల 7న జైపూర్‌లో అరెస్టుచేసినవారిని విడుదలచేయాలనీ పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలనీ కోరారు.

రాజస్థాన్ గవర్నర్ నిర్ణయం మారనంతవరకు ప్రజలు సంతృప్తి చెందలేరని ఆయన అన్నారు

సుఖాడియాకు రాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ మార్చి 9 (యు ఎన్.ఐ)

వ్యక్తిగా గుండెపోటు వచ్చినందున ప్రస్తుతం వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీమంత్రి శ్రీ మొరార్జి దేశాయ్ హోంమంత్రి శ్రీ వై.బి. చవాన్ డాక్టర్ సుశీలా నయ్యర్ శ్రీ రాజ్ బహదూర్ మహారాజా కర్ణ సింగ్, శ్రీ హిమేంద్ర దేశాయ్ శ్రీ జగ్‌జీవన్ రామ్ శ్రీ సుఖాడియాను పరామర్శించి వచ్చారు

భూమిశిస్తు, ఇంటిపన్ను రద్దుకు యు. పి. సంయుక్త దళ వాగ్దానం

33 సూత్రాలతో కనీస కార్యక్రమ ప్రకటన

లక్నో, మార్చి 9 (యుయన్ ఐ)

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోని కాంగ్రెసేతర పార్టీలు. ఇండిపెండెంటులు శ్రేణులు కలసి ఏర్పాటుచేసిన సంయుక్త దళం 33సూత్రాలతోకూడిన కార్యక్రమాన్ని ఆమోదించినది. అహేతుకంగా వ్యయాలను అక్రమంగా నిల్వచేయడం వర్తకులలో అధిక లాభార్జనకు అవకాశాలు కల్పిస్తున్న పరిస్థితులను తొలగించడానికి తగిన విధంగా వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయానికి సంబంధించిన విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆ కార్యక్రమం కోరుతున్నది

భూమిశిస్తు, వృత్తిపన్ను ఇంటిపన్ను వివిధ దశలలో విధించే అమ్మకం పన్నులను కూడా రద్దుపరచాలని ఈ కార్యక్రమంలో కోరుతున్నారు.

గత ఇరవై సంవత్సరాలలో రాజకీయ నాయకులు ఉన్నత స్థానాలలోని ప్రభుత్వోద్యోగుల అధికార దుర్వినియోగం గురించి దర్యాప్తు సంఘ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనికూడా కోరారు

అధికార భాషగా ఇంగ్లీషును పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో రెండవ అధికారభాషగా ఉర్దూను గుర్తించడానికి జనసంఘం తప్ప తక్కిన అన్ని పార్టీలు అంగీకరించాయి మెజారిటీ వర్గాలకు రాజ్యాంగరీత్యా ఉన్న రక్షణలను సక్రమంగా అమలుపరచగలమని ఆ కార్యక్రమంలో హామీఇచ్చారు.

జీవనవ్యయసూచికి అనుగుణంగాను, కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగాను రాష్ట్రఉద్యోగులకు కరువుభత్యం చెల్లించాలని ఆ కార్యక్రమంలో చెప్పారు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలలోనివి చేసే ఉపాధ్యాయుల వేతనాలలోని వ్యత్యాసాలను తొలగించాలని కూడా కోరారు.

బీహారు విద్యార్థులకు ఫీజుల రిమిషన్

పాట్నా మార్చి 9 యు ఎన్ ఐ

బీహార్‌లోని పాఠశాలలు కళాశాలలలో విద్యార్థులు గత డిసెంబర్ నుండి చెల్లించవలసిన మూడు నెలల ట్యూషన్ ఫీజులకు రిమిషన్ యిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది బీహార్ మంత్రివర్గం ఈ ఉదయం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నది

గత మూడుమాసాలలో కొనసాగిన విద్యార్థుల ఆందోళన కారణంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలను ఆ సమయంలో మూసివేసారు ట్యూషన్ ఫీజులకు రిమిషన్ యివ్వడ వల్ల విద్యాసంస్థలకు వాటిలైనట్టా న్ని భరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది

ఈ ట్యూషన్ ఫీజుల రిమిషన్ యివ్వడం వల్ల విద్యాసంస్థలకు సుమారు 50 లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లుతుందని అచనా

లోక్‌సభ స్థానానికి గ్వాలియర్ రాజమాత రాజీనామా

న్యూఢిల్లీ మార్చి 9 యు ఎన్ ఐ)

గ్వాలియర్ రాజమాత శ్రీమతి విజయరాజె లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు ఆమె రాజీనామా ఈ నెల 8న తేదీనుండి అమలులోకి వచ్చినట్టు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది గ్వాలియర్ రాజమాత మధ్యప్రదేశ్ అసెంబ్లీ లోక్‌సభ స్థానాలకు ఎన్నికైనారు ఆమె గుణసియోఅక వర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైనారు

మహారాష్ట్ర నుండి రాజ్యసభకు ఎన్నికైన శ్రీ ఉద్ధవ్ రావు పాటిల్ రాష్ట్రపతి సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినట్టున్నా ఆయన రాజీనామా ఈనెల 2 నుండి అమలులోకి వచ్చినట్టున్నా పేర్కొంటూ రాజ్యసభ సచివాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది

మద్రాసు రాష్ట్రంలో దూరప్రాంతాల బస్ ఛార్జీల తగ్గింపు

ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రి వెల్లడి

మద్రాసు మార్చి 9 (యు.ఎన్ ఐ.)

మద్రాసు ప్రభుత్వం రాష్ట్రంలో అమలులో ఉన్న దూరప్రయాణపుబస్సు ఛార్జీలను తగ్గించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు పబ్లిక్ వర్క్సు రవాణా శాఖల మంత్రి శ్రీ యం కరుణానిధి నేడు ఇక్కడ విలేకరులకు తెలియచేసారు

దూర ప్రాంతాల బస్సు రూట్లలో తిరిగే ఆర్.టి.సి సర్వీసు బస్సులలో సూలు చేస్తున్న ఛార్జీలు ప్రయివేటు బస్సులలో వసూలుచేసే ఛార్జీలకన్న హెచ్చుగా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు

మద్రాసు ప్రభుత్వం మద్రాసునగరం నుండి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి పుణ్యక్షేత్రానికి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును నిర్వహిస్తున్నది. రాష్ట్రంలోని వివిధ జిల్లా ముఖ్యపట్టణాలకు కూడ ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నట్టు ఆయన వెల్లడించారు.

కాశ్మీర్‌లో ఎన్నికలపై ఉధాంట్‌కు పాకిస్తాన్ దౌత్యాధికారి ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి మార్చి 9 (పిటిఐ)

ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ దౌత్యాధికారి ఎస్ ఎ పాషా నేడు సమితి ప్రధాన కార్యదర్శి ఉధాంట్‌ను కలుసుకొని జమ్మూ- కాశ్మీర్‌లో ఇటీవల ఎన్నికలు "కేవలం ఒక తతంగ"గా జరిగినాయని చెప్పినట్టు పాకిస్తాన్ వర్గాల వారు అంటున్నారు.

అనేక ఇతర రాష్ట్రాలలో ఓడిపోయిన కాంగ్రెస్‌కు జమ్మూ కాశ్మీర్‌లో అనేక స్థానాలు లభించడం ఈ ఎన్నికలు "కేవల తంతు" అనే రుజువు అయిందని కూడా ఆయన అన్నారట.

కాశ్మీర్ సమస్యలను భద్రతా సంఘ సమావేశంలో ప్రస్తావించడానికి ఇది పాకిస్తాన్ ప్రారంభచర్య అని ఇక్కడి దౌత్య వర్గాలవారు భావిస్తున్నారు.

మిశ్రమ ప్రభుత్వాలపట్ల పి. ఎస్. పి. విధానం

జాతీయ కార్యవర్గంలో నేడే పరిశీలన

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

కాంగ్రెసుకు మెజారిటీలేని రాష్ట్రాలలో ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గాల పట్ల తమ పార్టీ విధానం మారాలని రేపు ఇక్కడ ప్రారంభమయ్యే ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో కొన్ని రాష్ట్ర శాఖల ప్రతినిధులు కోరనున్నారు

జనరల్ ఎన్నికల అనంతరం తొలి సారిగా జరుగుతున్న పి ఎస్ పి జాతీయ కార్యవర్గ సమావేశ మూడు రోజులు జరుగుతుంది

ఎన్నికల అనంతరం కాంగ్రెసేతర మంత్రివర్గాల స్థాపనకు తమపార్టీ తోడ్పడాలనీ అయితే మిశ్రమ ప్రభుత్వాలలో చేరరాదని గత అక్టోబర్‌లో జరిగిన సమావేశమైన పి ఎస్ పి జాతీయమండలి తీర్మానించినది

ఈ సూత్రానికి అనుగుణంగా పశ్చిమ బెంగాల్ బీహార్ ఉత్తరప్రదేశ్ శాసన సభలకు ఎన్నికైన పి ఎస్ పి సభ్యులు కాంగ్రెసేతర పార్టీల సంయుక్త లెజిస్లేచర్ పార్టీలో ఇదివరకే చేరారు కాని బెంగాల్ బీహార్ రాష్ట్రాలలో ఏర్పాటైన మిశ్రమ మంత్రివర్గాలలో ఇంత వరకు చేరలేదు

శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన మిశ్రమమంత్రివర్గంలో పాల్గొనడానికి పార్టీ అధిష్ఠానవర్గం అనుమతినికోరుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర శాఖ గతసమావేశంలో ఒకతీర్మానం మోదిచారు బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన పి ఎస్ పి సభ్యులు కేంద్రనాయకత్వం అనుమతినికోరలేదు గాని మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి పూర్తి సుముఖత చూపుతున్నట్టు తెలుస్తున్నది.

మైసూరు అసెంబ్లీకి మైసూరు నుండి పార్లమెంటుకు ఎన్నికైన పి ఎస్ పి సభ్యులు ఈనెల 2వ తేదీ బెంగళూరులో జరిగినసమావేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలలో పాల్గొనదలచిన రాష్ట్రశాఖలకు జాతీయ మండలి అనుమతి ఇవ్వాలని సిఫారసు చేస్తూ ఆమోదించిన తీర్మానం ద్వారా బెంగాల్ బీహార్ రాష్ట్రశాఖలకు మద్దతు లభిస్తున్నది

పి ఎస్ పి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడిక్కడ విలేకరులతో మాటాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రశాఖ తీర్మానం ఒకటి మాత్రమే పార్టీ కేంద్ర కార్యాలయానికి అందినదనీ మైసూరు రాష్ట్రశాఖ తీర్మానం విషయం అసలు తెలియదని చెప్పారు

తీర్మానాన్ని తను ప్రతిపాదించినదానిని ఆమోదించాలని పట్టుపట్టగలనని జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ సి ఎల్ కాగోవిందరెడ్డి మైసూరు చెప్పారు

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు ఎస్.ఎస్.ద్వివేది సూచనలు

కలకత్తా మార్చి 9 (యు యన్ ఐ)

కాంగ్రెసేతర పార్టీలు ఏర్పాటు చేసిన మిశ్రమ ప్రభుత్వాల నిర్వహణ కొంతకాలం పాటు చక్కగా ఉండగలదనీ అయితే కాంగ్రెసేతర పార్టీలలో ఒక విధమైన పునర్వర్గీకరణ జరిగితప్ప భవిష్యత్తులో మిశ్రమ మంత్రివర్గాలకు చిక్కులు ఎదురుకావచ్చునని పి ఎస్ పి నాయకుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎస్ ఎస్ ద్వివేది నేడిక్కడ చెప్పారు

యు యన్ ఐ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ ద్వివేది మాటాడుతూ సమస్యలపట్ల కాంగ్రెసేతర ప్రభుత్వాలు అవలంబించే వైఖరి విషయంలో జాగరూకతతో వ్యవహరించడ అవసరమని నొక్కి చెప్పారు.

కాంగ్రెసేతర పార్టీలు పెక్కుకలసికొన్ని రాష్ట్రాలలో ఐక్యసంఘటనలుగా ఏర్పడి ప్రభుత్వాలను స్థాపించాయి ఆ పార్టీల మధ్య ఒక రకమైన పునర్వర్గీకరణ చాలా అవసరం లేనట్టయితే భవిష్యత్తులో అధికారంకోసం మితవాది అతివాద వర్గాలకు చెందిన పార్టీల మధ్య కీచులాట ప్రారంభమై కల్లోల పరిస్థితికి దారితీయవచ్చునని శ్రీ ద్వివేది అన్నారు

కాంగ్రెసేతర ప్రధానమన్త్రియైనట్టి నిజమైన ప్రజాస్వామిక పార్టీ ఏర్పాటుకొన్ని ప్రాథమిక చర్యలు గైకొనే విషయమై కాంగ్రెసేతర పార్టీ శీఘ్రంగా పని చేయాలని ఆయన సూచించారు.

ఐక్య ప్రజాస్వామిక పార్టీ అవసరమని తాను చెప్పడంలో కాంగ్రెసేతర పార్టీలన్నీ విలీనం కావాలన్న అర్థం లేదనీ కాంగ్రెసు వ్యతిరేక పార్టీల సంఖ్యను వీలయినంతవరకు తగ్గించాలన్నదితన అభిప్రాయమని ఆయన చెప్పారు

ఎన్నికల అనంతరం నెలకొన్న రాజకీయ పరిస్థితివల్ల సామాన్య ప్రజలకు మానసికంగా ప్రహ్మాండమైన తృప్తి కలిగినదని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర గవర్నర్ల సంఖ్యే అధికం

న్యూఢిల్లీ మార్చి 9 (పి టి ఐ)

రాష్ట్రాల గవర్నర్‌లలో అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసేతరులే దాదాపు ముప్పయి ఒకటి తుమంది మాత్రమే కాంగ్రెసు వాదులు

కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు నియమితులైనవారు గనుక ప్రస్తుత గవర్నర్‌లలో కొందరు రాజీనామా చేయాలన్న కోరికను పురస్కరించుకొని నేడు ఇక్కడ ఈ స్పష్టీకరణ చేశారు

అయిదు రాష్ట్రాలు అస్సాం నాగా రాష్ట్రం, పంజాబ్ హర్యానా కేరళలో గవర్నర్లుగా ఇదివరకు ప్రభుత్వాధికారులుగా పనిచేసినవారే ఉన్నారు ఒరిస్సా గవర్నర్ ఒక సుప్రసిద్ధ ఇంజినీర్.

జమ్ము, కాశ్మీర్, మద్రాసు రాష్ట్రాలలో మాజీ రాజులు గవర్నరుగా ఉన్నారు. మద్రాసులో శాశ్వతిక గవర్నర్‌గా ఉన్న శ్రీ ఉజ్జల్ సింగ్ కూడా కాంగ్రెసు వాది కారు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై పి ఎస్ పి మాజీ నాయకుడు గవర్నర్లుగా ఉన్న కొద్ది మంది కాంగ్రెసు వాదులలో ఒకరు లోక్‌సభ మాజీ స్పీకర్ మరొకరు ఐ. ఎన్ టి యు సి నాయకుడు.

శృంగేరీ పీఠాధిపతికి నేపాల్‌లో సన్మానం

ఖట్మాండు మార్చి 9 (పి టి ఐ)

నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాది భక్తులు విష్ణుమతీనదిలో స్నానాలుచేసి పశుపతినాథ మందిరాన్ని సందర్శించారు

ఈ పండుగను జరుపుకోవడానికి 12 వేల మంది యాత్రికులు వచ్చారు. వీరిలో చాలా మంది భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు.

శృంగేరిపీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య ఈ మందిరాన్ని సందర్శించి పశుపతి నాథుని పూజించడం ఈ సంవత్సరం ప్రత్యేకత. ఆరవ శతాబ్దంలో ఆది శంకరులు ఈ ఆలయాన్ని సందర్శించారు ఆ తరువాత గత 13 శతాబ్దాలలోనూ మరే శంకరాచార్య ఇక్కడికి రాలేదు.

జగద్గురువు గత శుక్రవారం నుండి ఇక్కడ ఉన్నారు ఆయన దర్శనం చేసుకోవడానికి వేలాది భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు శ్రీ శంకరాచార్య ఇక్కడి ఒక ఆరుబయలు రంగస్థలంలో ఐదువేలకుపైగా మంది భక్తులకు దర్శనమిచ్చి ధార్మికోపన్యాసాలు చేశారు

స్థానిక బ్రాహ్మణుడొకరు జగద్గురువుకు ఒకఅపురూపమైన అమూల్యమైన గౌరీశంకర రుద్రాక్షమాలను బహూకరించారు ఈమాలలో 54 రుద్రాక్షలున్నాయి ఈబ్రాహ్మణునికి ఈరుద్రాక్షమాలను ప్రధాన మంత్రి సూర్య బహాదుర్ థాపా తాత బహూకరించారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

ఖమ్మం జిల్లాలో గిరిజనులకు 10వేల ఎకరాల భూమి

ఖమ్మం మార్చి 9 పి. టి. ఐ)

ఖమ్మం జిల్లాలో గత మాసాంతానికి 13 377 ఎకరాలు భూమి లేని వారికి పంచిపెట్టినట్టు కలెక్టరు శ్రీ పి ఎస్. కృష్ణన్ విలేఖరులకు తెలిపారు.

ఇందులో 10 వేల ఎకరాలు కొత్తగూడెం భద్రాచలం బూర్గంపాడు ఎల్లందు తాలూకాలలోని ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులకు పంచి పెట్టినట్టు కలెక్టరు తెలిపారు.

ఇంకా 25 వేల ఎకరాలు పంపిణీ కావలసి ఉన్నట్టు ఆయన చెప్పారు

నిర్బంధంలో వున్న సంయుక్త దళ సభ్యులతో గాయత్రీదేవి చర్చలు

జైపూర్ మార్చి 9

స్వతంత్రపార్టీ నాయకురాలు మహారాణి గాయత్రీదేవి నేడు సెంట్రల్ జైలుకు వెళ్లి సంయుక్తదళ్ నాయకులతో సమారు అరగంటసేపు చర్చలు జరిపారు తర్వాత ఆమె అనుమతితో వెళ్ళి అక్కడ చిత్రిస్తూ ఉన్న ఉద్యమకారులను పరామర్శించి వారికి పండ్లు ఇచ్చారు.

వివాహాది శుభకార్యములకు
బనారస్, కాంచీపురం, ధర్మవరం పట్టు
దేవోతి మరియు ఫ్యాన్సీ రకాలు
సరసమైన ధరలకు లభించును
వెంకటరమణ బనారస్ సిల్క్ హౌస్
ఆంధ్రబ్యాంక్ ఎదుట సికిందరాబాద్
ఫోన్ 73648

ఫ్లోరింగ్ టైల్స్‌కు ఉపయోగించండి
హిందుస్తాన్ టైల్స్
గట్టితనానికి, అందానికి, ఫినిష్‌కు ప్రసిద్ధి
హిందుస్తాన్ సెలక్ట్ సిమెంట్ ఇండస్ట్రీస్ (హైదరాబాద్)
ఫ్యాక్టరీ హైదరాబాద్-13 ఫోన్: 47295
ఆఫీసు: 5 2 149 148 అర్ పి.రోడ్ సికిందరాబాద్ ఫోన్: 75167

భారత తంతితపాలా శాఖ
టెలిఫోన్ ట్రంక్ కాల్సు, ఫోనోగ్రామ్ బిల్లులకు సంబంధించి అతిముఖ్య ప్రకటన
హైదరాబాద్ సికిందరాబాద్ ఇరుప్రదేశాలలోను ఆంధ్రా సర్కిల్‌లోవున్న టెలిఫోన్ చందాదార్లకు ఇందు మూలమున తెలియచేయడమేమనగా 1967 మార్చి నెలలోనుఅతరాత చేసే టెలిఫోన్ మరియుఫోనోగ్రామ్ కాల్సుకు ఇవ్వవలసిన నెలసరి ట్రంక్ కాల్ బిలులలో మట్లాడిన తేదీ మరియు అందుకు చేసిన ఛార్జీలు మాత్రమే సూచిచడం జరుగుతుంది ఒకేరోజున ఒకపార్టీతో ఎక్కువసారు మాట్లాడిన పక్షంలో ప్రతిసారీ మాటాడినదానిని అయిన ఛార్జీలను విడివిడిగా దేనికి దానికి సూచిచడం జరుగుతుంది ఫోనోగ్రామ్ కాలు కలుపుకునివుంటే 95వ కోడ్ నెంబరు తేదీకి ఎదురుగా పేర్కొనబడును ఈమార్పును విజయవంతగా చేయడానికి టెలిఫోన్ వినియోగదారు సహకరించాలని కోరుతున్నాము ఎప్పుడయినా చేసిన కాలు వివరాలు కోరువారికి ఒకరూపాయి ఛార్జు చెల్లించినట్లయితే తెలుపగలము ఈఛార్జీ ప్రతి పద్దులకు లేక అందులో భాగానికి చేగుడం జరుగుతుంది అయితే ప్రతి బిలుకు కనీసం 1/- రూపాయి ఛార్జు వసూలు చేయబడును చందాదార్లు తాముచేసే కాలు వివరాలను వ్రాసుకుంటూ ఈ సౌకర్యాన్ని, అత్యవసరమని తోచినపుడు లో మాత్రమే వినియోగించుకోమని కోరుతున్నాము

డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్
హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్-29
మరియు
పోస్ట్‌మాస్టర్ జనరల్
ఆంధ్రా సర్కిల్ హైదరాబాద్-1

మీ వ్యవసాయాన్ని పెంపొందించి అధిక దిగుబడులకు తోడ్పడటానికి మీనన్ అండ్ మీనన్ వారు పమ్ములను తెలంగాణా డిస్ట్రిబ్యూటర్లుగా నియమించి మాయొక్క సదవకాశం కల్గించినారని తెలియపరచటానికి సంతోషించుచున్నాము
ఇప్పుడు మీనన్ పంజనులు తకావిపై మేము రెడీ స్టాక్‌నుండి సప్లయిచేయగలము

6 BHP 650 RPM క్రూడ్ ఆయిల్ ఇంజిన్
Phone: 74779
వివరములకు :-
ది అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కంపెనీ
4 5. దుర్గాభవన్ రాష్ట్రపతిరోడ్డు సికింద్రాబాదు

రాజీకైకామరాజ్ పరిణామం
8వ సంయుక్త వారం!
కడుపుబ్బ నవ్వించే హాస్యం మహోన్నతమైన వినోదం గల అత్యుత్తమ కుటుంబగాథా చిత్రం
దేవే దగోయల్స్
"పన్‌లాబ్"
(ఈస్ట్‌మన్‌కలర్)

సంజై. బబిత. ప్రాణ్ హెలెన్. మనోరమ. ఓంప్రకాష్
దర్శకత్వం: దేవే దగోయల్ సంగీతం: రవి
అశోక్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజు రేఆటలు: 3.00 6.15.9.30
సాదియ-బారంగాబాద్
దుర్గాకళామందిర్-వరంగల్
వి. మరిడేశ్వరరావు అండ్ కంపెనీ. రిలీజ్

25 వ వారం
జరుపుకొనుచున్న బాలచందర్
ప్రసిద్ధి ప్రొడక్షన్స్
లేత మనసులు
నేడే చూడండి!
దర్శకత్వం: కృష్ణన్ పంజు
సత్యటాకీస్
అల్వాల్
అశోక్
నిజామాబాద్
రాధాకృష్ణ
మహబూబ్ నగర్

అంజలి
జనరల్ బజార్ : సికిందరాబాద్
ఫోన్ : 74315
రోజూ ఉదయం 10-30 ఆట
"అగ్గిపిడుగు"
ఎన్ టి రామారావు కృష్ణకుమారి
దర్శకత్వం: విశ్వనాథ్
రేట్లు: 0-50, రు: 1/-, 1-40, 1-80

సంయుక్త వారం

(1వ పేజీ తరువాయి)

కేంద్రానికి, రాష్ట్రాలకుమధ్య విభేదాలు రావచ్చునని ఆయన సూచించారు

అటువంటి సమస్యలను పరిష్కరించేందుకు అనుసరించవలసిన సూత్రాలను ప్రభుత్వమూ పార్టీ కలసి రూపొందించాయత్నించాలని వర్కింగ్ కమిటీ అంగీకరించింది దానిపై వర్కింగ్ కమిటీ తిరిగి రేపు పరిశీలన జరుపుతుంది

ఆర్థిక విభాగంపైన వర్కింగ్ కమిటీ నేడు చర్చించవలసి ఉన్నది కాని పార్లమెంటరీ పార్టీ వ్యవహారాలు ఎన్నికల పూర్తి అయే వరకూ ఆ విషయాన్ని చర్చించకుండా ఉండాలని నిర్ణయించారు.

సుకర్నోను పదవిలో నుండి తొలగించాలని మరికొందరి అభ్యర్థన

సింగపూర్, మార్చి 9 (రాయిటర్)

నేడు జరిగిన ఇండోనీషియా పార్లమెంటు సమావేశంలో ప్రసంగించిన సభ్యులలో పెక్కు మంది ప్రెసిడెంటు సుకర్నోను పదభ్రష్టుని చేయాలన్న పార్లమెంటరీ తీర్మానాన్ని సమర్థించినట్టు జకార్తా రేడియో వార్తను ప్రసారం చేసింది

దేశజనాభా ఒక్కరోజులో 35 వేలపెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 10(యు ఎన్.ఐ)

ఇవాళ శుక్రవారంనాడు భారత దేశం మొత్తం జనాభా 50.74 26 722. నిన్నటికి నేటికి జనసంఖ్యలో 34 240 పెరుగుదల ఏర్పడింది.

నగరంలో నేడు

కళ్యాణకుమారి ఆశ్రమ వ్యవస్థాపకురాలు సాయిబాబా ముఖ్య శిష్యులు శ్రీ ఉపాసనీబాబా అనంతరం గురుపీఠ అలంకరించిన సతీగోబావారి మాతా సాయంత్రం 6 గంటలకు ఆవులమందలోని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి విచ్చేసి రాత్రి 7.30 ల వరకు భక్తులకు దర్శనం ఇస్తారు.